




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 16 | కర్నూలు | శనివారం 08 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# రాష్ట్ర మంత్రుల పనితీరుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

## ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

అమరావతి,ఫిబ్రవరి7(శ్రీచక్ర) రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉ ంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి



16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారధి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.


# నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి,ఫిబ్రవరి7(శ్రీచక్ర) ): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ– 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

# ఓటర్లలో జాబితాలో అవకతవకలు

## ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(శ్రీచక్ర) ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు



తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

# ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(శ్రీచక్ర) : ప్రధాని నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగర్జున ఫ్యామిలీ భేటీ అయింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు.



# మద్యం కుంభకోణం విచారణలో ప్రభుత్వం దూకుడు

## రాజశేఖర్ బాబు బృందంలో ఎక్సైజ్ అధికారులు

## ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం

అమరావతి,ఫిబ్రవరి7(శ్రీచక్ర) :వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దూకుడు పెంచింది. రెండురోజుల క్రితం విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్ బృందాన్ని ప్రభుత్వం నియమించింది. ఇందులో తాజాగా ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా బృందంలో సభ్యులుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.స్వామినాధన్, ఎ.జనార్ధన్ రావు, ఇన్స్‌పెక్టర్‌లు వైకుంఠరావు, దుర్గా ప్రసాద్, రవేష్, శేషయ్య, శ్రీనుబాబు, రమణలను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది ప్రభుత్వం. వీరందరినీ వెంటనే రిలీవ్ చేసి విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందం అంతా కూడా మద్యంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందానికి సహకరించాలని తెలిపారు. అలాగే సిట్ బృందం అడిగిన వివరాలను సంబంధిత శాఖలు వెంటనే ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. కాగా.. మద్యం కుంభకోణంపై నియమించిన సిట్ బృందం సీఐడీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని.. ప్రతీ 15 రోజులకు ఒకసారి నివేదికను రూపొందించి సీఐడీ చీఫ్ ద్వారా ప్రభుత్వానికి అందించాలని గతంలోనే ఆదేశించింది. ఎవరినైనా అరెస్ట్ చేసే అధికారం సిట్‌కు ఉంటుందంటూ వారికి పోలీస్‌స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేసి.. అధికారాలను కట్టబెట్టింది కూటమి ప్రభుత్వం. తాజాగా మద్యం కుంభకోణంపై విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అవసరం అవుతారని ప్రభుత్వం భావించింది. దీంతో ఎక్సైజ్ అధికారుల సహకారం తీసుకునేందుకు ఆ డిపార్ట్‌మెంట్ లో కొంతమంది అధికారులను సిట్ బృందంలో నియమించాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ప్రభుత్వానికి వినతి చేశారు.

# సైకో మారడమే జగన్ 2.0 : మంత్రి సంధ్యారాణి

## జగన్ గుర్తించి తెలుసు కనుకనే వైఎస్ షర్మిల్, విజయలక్ష్మి దూరంగా ఉన్నారు



అమరావతి,ఫిబ్రవరి7(శ్రీచక్ర) : సైకో జగన్‌గా మారడమే జగన్ 2.0 అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శవం లేస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారని చెప్పారు. జగన్ తీరు మారకుంటే.. ప్రజలే జగన్‌ను ఏపీ నుంచి బయటకు గెంటుతారని అన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టిడించే పరిస్థితిని.. జగన్‌రెడ్డి తెచ్చుకోవద్దని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తాను సిఫార్సు చేస్తానని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్‌కు చూపించుకోవాలని హితవు పలికారు. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి అని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని జగన్‌ను ప్రజలు ఎన్నుకుంటే... అసెంబ్లీకి ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. జగన్‌కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందన్నారు. ఐదేళ్లు అసభ్యంగా మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. జగన్‌కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దం కిలో 56 మందికి రూ.77 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. జగన్ ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు.

# కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

## చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు

## ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం

## వివరాలు వెల్లడించన ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ముంబై,ఫిబ్రవరి7(శ్రీచక్ర) విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా– ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే పక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఈ ఏడాది మార్చితో ముగిసే 2024–25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025–26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025–26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు.కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉ ంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.

# సంపాదకీయం

## సీఎంగా వర్గానికి కొమ్ము కాస్తారా...

గతేడాది మణిపూర్‌లో జరిగిన అల్లర్లు ఎంతటి హింసకు దారితీశాయో.. ఎన్ని వందల మంది ప్రాణాలను తీసుకున్నాయో.. భారత్ మొత్తం చూసింది. అయితే.. ఆ అల్లర్ల వెనుక ఎవరున్నారు? హింసను ప్రేరేపించింది ఎవరనేదానిపై.. ఆ రాష్ట్ర సీఎం బీరెన్ సింగ్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు ఆయన పేరుతో ఓ ఆడియో క్లిప్ వైరల్ అవడమే ప్రధాన కారణం. మెయితీలు, కుకీల మధ్య జరిగిన హింసను.. సీఎం బీరేన్ సింగే ప్రేరేపించారని లీకైన ఆడియో క్లిప్ హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను లూటీ చేసేందుకు.. మెయితీలకు అవకాశమివ్వండి అంటూ ఆదేశించే ఆడియో క్లిప్ వైరల్ అయింది. దాంతో వివాదం మరింత ముదిరింది.సీఎం బీరేన్ సింగ్ వ్యాఖ్యలతో సంబంధం ఉన్న ఆడియో టేపులు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాంతో.. ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకొని సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. లీక్ అయిన ఆడియో క్లిప్‌లను.. హైదరాబాద్‌లోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్.. ట్రూత్ ల్యాబ్స్ పరిశీలించింది. అందులోని వాయిస్.. సీఎం బీరెన్ సింగ్ గొంతుతో 93 శాతం మ్యాచ్ అయిందని.. కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు రిపోర్ట్ ఇచ్చారు. అదే.. ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఆడియో క్లిప్‌పై.. కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ పరిశీలనకు 3 వారాల గడువు కావాలని కోరారు. ఇలాంటి పిటిషన్ దాఖలు చేయడం వెనుక కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఉద్దేశాన్ని సైతం ప్రశ్నించారు. వారికి సైద్ధాంతిక ధోరణులు, వేర్పాటువాదుల రకాలు ఉన్నాయని మెహతా వాదించారు. పిటిషనర్ ఉద్దేశం కేవలం ఇప్పుడున్న సున్నితమైన అంశాన్ని మరింత మరిగించడమేనన్నారు. పైగా.. ఈ కేసుని మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన కోరుతున్నారు. అయితే.. ఈ కేసుని.. తాము విచారించాలా? మణిపూర్ హైకోర్టు విచారించాలా? అనేది తదుపరి విచారణలో నిర్ణయిస్తామని సుప్రీం ధర్మాసనం తెలిపింది.పూర్తి వాదనలు విన్న తర్వాత? సీఎం బీరెన్ సింగ్ ఆడియోకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్ అందించాలని.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ అథారిటీకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. వాస్తవానికి.. ఏడాదిన్నర కాలంగా మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.మెయితీలు, కుకీల మధ్య రేగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 250 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ.. ఆ రాష్ట్రం అట్టుడుకుతూనే ఉంది. హింసని నిలువరించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రయత్నిస్తోంది. ఓ వైపు సర్కార్ చర్యలు కొనసాగుతున్నా.. హింసను పూర్తిగా అణచివేయడంలో పూరి స్థాయిలో విఫలమవుతున్నారనే అభిప్రాయాలున్నాయి. ఇదే సమయంలో.. హింసను ప్రేరేపించేలా ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌పై ఆదేశాలిచ్చారంటూ వచ్చిన ఆరోపణలు.. ఈ సమస్యని మరింత క్లిష్టంగా మార్చాయి.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ.. హింసాగ్నిని చల్లార్చేందుకు, శాంతిభద్రతల్ని కాపాడేందుకు ప్రయత్నించాల్సిన సమయంలో.. ఓ వర్గానికి కొమ్ము కాస్తూ.. వారి పట్ల సానుకూలతను వ్యక్తం చేయడం, హింసను ప్రేరేపించేలా ఆదేశాలిచ్చారనే ఆరోపణలు.. ఇప్పుడు దేశ రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాలు, హింస ఏ స్థాయికి చేరాయో అంతా చూశాం. ఇలాంటి సమయంలో.. సీఎం బీరేన్ సింగ్ చర్యలు మరింత హింసను పెంచేలా చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి.పైకి అంతా ప్రశాంతంగానే కనిపిస్తున్నా.. మణిపూర్ ఇంకా మండుతూనే ఉంది. అక్కడి వాతావరణమంతా.. నివురుగప్పిన నిప్పులానే ఉంది. ఘర్షణలు తగ్గినప్పటికీ.. మెయితీ, కుకీ, నాగ తెగల ప్రజలు కలిసి జీవించాలనే కల.. కొన్ని నెలల కిందటే చెదిరిపోయింది. పరస్పర విశ్వాసం కోల్పోయిన అక్కడి ప్రజలు నిస్సహాయంగా మారారు. హింసాత్మక అల్లర్లు ఆగిపోయి ఏడాదిన్నర దాటినా.. మణిపూర్‌లో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. ఇంకా.. మెయితీలు, కుకీ తెగలు రగిలిపోతూనే ఉన్నాయి. ఇంతలోనే.. సీఎం బీరేన్ సింగ్ పేరుతో ఆడియో క్లిప్ వైరల్ అవడం.. అందులో మెయితీలకు సానుకూలంగా మాట్లాడారనే ఆరోపణలతో.. హీట్ మరింత పెరిగింది. ఈ పరిస్థితుల నుంచి మణిపూర్ ఎప్పటికి బయటపడుతుందన్నదే ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మెయితీలు, కుకీ తెగల మధ్య భూమి, పలుకుబడి విషయంలో మొదలైన వివాదం.. రెండు జాతుల మధ్య హింసకు దారితీసింది. అది కాస్తా.. రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చేసింది. ఈ భయానక పరిస్థితుల్ని భారత్ మొత్తం చూసింది. ఇప్పటికీ.. మణిపూర్‌లో ఆ రెండు తెగల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఏడాదిన్నర కిందట అక్కడ అల్లర్లు చెలరేగినప్పుడు.. ఇండియన్ ఆర్మీ, పారామిలిటరీ బలగాలు, పోలీసులు.. హింసను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా.. ఆ మంటలు చల్లారలేదు. ఆ సమయంలోనే పోలీసుల ఆయుధాల్ని దొంగిలించారు

# అన్న క్యాంటిన్ లో సినీ ప్రముఖులు

విశాఖపట్నం ఫిబ్రవరి 7,విశాఖలో అన్న క్యాం టీన్ వద్ద ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది.రామా టాకీస్ అంబేద్కర్ భవనం వద్ద ఉన్న అన్నా క్యాంటీన్లో డాన్స్ మాస్టర్ ప్రముఖ దర్శకుడు రణం చిత్రం ద్వారా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న అమ్మ రాజశేఖర్ తో పాటుగా జబర్దస్త్ కమెడియన్ నటుడు ముక్కు అవినాష్ తల చిత్రం ద్వారా హీరోగా పరిచయం అవుతున్న నటుడు రాగిణి రాజ్ లు అన్నా క్యాంటీన్లో భోజనం చేశారు.ముందుగా క్యూలో నిలబడి టోకెన్ తీసుకొని అనంతరం సామా న్య ప్రజలతో కలిసి సంతోషంగా అన్నా క్యాంటీన్లో ఆహారం తీసుకు న్నారు అనంతరం దర్శకుడు అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ తన కుమారుడు రాగిణి రాజ్ హీరోగా పరిచయం అవుతున్న తలచిత్రం ప్రమోషన్ లో భాగంగా విశాఖ విచ్చేసామని మధ్యాహ్నం ఆకలి గా వేస్తున్న నేపథ్యంలో రామా టాకీస్ రోడ్డులో ప్రయాణంలో అన్నా క్యాంటీన్ వద్ద అన్నం తినేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు ప్రభుత్వం పేదల కోసం క్వాలిటీ ఫుడ్ అందించడం ఎంతో శుభ పరిణామం అన్నారు అనంతరం నటుడు అవినాష్ మాట్లాడుతూ పేదవారి కోసం ప్రభుత్వం నాణ్య మైన ఆహారాన్ని అందిస్తుందని ఈరోజు దర్శకుడు అమ్మ రాజశేఖర్ ద్వారా అన్న క్యాంటీన్ రుచి చూడగలిగానని సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేయడం తాను జీవితంలో మర్చిపోలేను అన్నారు.

# అబద్దాలలో జగన్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే

విజయవాడ,అబద్దాలలో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిన వ్యక్తి జగన్ అని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు.శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో పార్టీలో ఎవరినీ కలవలేదని ఎవరితో మాట్లాడలేదని తానే ఒప్పుకుంటున్నాడని, దాచుకోవడం దోచుకోవడం అంటే ఏంటో చూపించడానికే జగన్ 2.0 అవతారం ఎత్తబోతున్నాడన్నారు. పరిపాలనా దక్షుడైన చంద్రబాబు పై విమర్శలు చేయడం జగన్ పిచ్చికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. తానూ దోచుకున్న సొమ్ము చంద్రబాబు గారు దోచుకున్నట్లు తానూ చేసిన అప్పులు కూటమి ప్రభుత్వం చేసినట్లు జగన్ రెడ్డి చెప్తున్నాడని జగన్ రెడ్డి చెప్తున్న అప్పుల్లో 20,000 కోట్లు ఏప్రిల్, మే నెలల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసినవేనన్నారు. ఎన్నికల కోడ్ సమయంలో తెచ్చిన అప్పులతో రాష్ట్రానికి ఏం చేసారని ప్రశ్నించారు. జగన్ రెడ్డిలాగా చంద్రబాబు గారు రుషికొండ ప్యాలెస్ లు కట్టుకోలేదు, ఇంటి చుట్టూ కోట్లు పెట్టి ఇనుప కంచెలు కట్టు కోలేదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 20 ఏళ్ళు వెనక్కి నెట్టి 8 లక్షల కోట్ల రాష్ట్ర సంపద దోచుకున్నాడని ఐదేళ్లలో విపత్తు నిధులు, పోలవరం, గ్రామపంచాయతీలు సహా కేంద్రం ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లించాడని డ్వాక్రా మహిళలు పొదుపు సొమ్ము 2,100 కోట్ల సైతం మింగేసిన తిమింగలాలని వ్యాఖ్యానించారు. ఐదేళ్లపాటు వేలాది మంది మహిళలపై అరాచకం చేసినా ఒక్కరిపై జగన్ చర్యలు తీసుకోలేదని సొంత తల్లికి, చెల్లికి అన్యాయం చేసిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు చెప్పడం విడ్డూరమన్నారు. గత ఐదేళ్లు తన నాయకులతో బూతులు మాట్లాడించిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు చెప్తున్నారని మండిపడ్డారు

# వారంలోగా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలి

### అదనపు కలెక్టర్ దాసరి వేణు

పెద్దపల్లి,ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కేటాయింపులకు బ్యాంకు గ్యారంటీలను వారంలోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కేటాయింపు బ్యాంకు గ్యారంటీ లపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపు కోసం 125 మంది రైస్ మిల్లర్లలో 15 మంది మాత్రమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించడం జరిగిందని, మిగిలిన రైస్ మిల్లర్లు వారం రోజులు బ్యాంకు గ్యారంటీ లను సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.బ్యాంకు గ్యారంటీల జారీ అంశంలో వివిధ బ్యాంకులలో ఆలస్యం అవుతుందని రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా , బ్యాంకు గ్యారంటీల జారీ విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ జారీ అంశంలో బ్యాంకుల నుంచి ఏదైనా ఇబ్బంది

ఉంటే లేదు బ్యాంక్ మేనేజర్ దృష్టికి వెంటనే తీసుకుని వెళ్లాలని అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు వారం రోజుల గడువులోగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన బ్యాంకు గ్యారంటీ లను ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నైమిశారణ్యంలో వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం

### వైభవంగా చక్రస్నానం

తిరుమల,ఉత్తర ప్రదేశ్ లోని నైమిశారణ్యంలో గల బాలాజీ ఆలయంలో శుక్రవారం ఉదయం శ్రీ శ్రీనివాస కళ్యాణాన్ని టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించింది.ముందుగా తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ శేషాచల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ స్వామి వారి ఉత్సవర్లను కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు.అనంతరం ఉదయం 11 నుండి 12 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మహా సంకల్పం, మాంగళ్య పూజ, మంగళ సూత్రధారణ మొదలయిన ఘట్టాలతో శాస్త్రోక్తంగా శ్రీ స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహించారు.చివరిగా శ్రీ స్వామి అమ్మవార్లకు నక్షత్ర హారతి, మంగళహారతి సమర్పించడంతో కల్యాణం దిగ్విజయంగా ముగిసింది. శ్రీవారు, అమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా తిలకించిన భక్తులు భక్తి పరవశంతో పులకించారు.

గోమతి నదీతీరంలో వైభవంగా చక్రస్నానం

మహా కుంభ మేళా సందర్భంగా నైమిశారణ్యంలోని గోమతి నదీ తీరంలో శుక్రవారం టీటీడీ వైభవంగా చక్రస్నానం నిర్వహించింది. ఉదయం 9 నుండి 10 గంటల మధ్య చక్రస్నానం ఘట్టం జరిగింది.

గోమతి నదీ తీరంలో చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చందనంతో అర్చకులు అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేక కైంకర్యాన్ని అందుకుని చక్రత్తాళ్వార్ ప్రసన్నుడయ్యాడు. అధికారులు, భక్తులు పుష్కరిణిలో పవిత్రస్నానాలు ఆచరించారు.ఈ కార్యక్రమాల్లో టీటీడీ డిప్యూటీ ఈవో శివ ప్రసాద్, హెచ్ డీపీపీ అదనపు సెక్రటరీ రామ్ గోపాల్, ఏఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి అల్లు అర్జున్ మామ



హైదరాబాద్, ఫిబ్రవరి 7, (న్యూస్ పల్స్) తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. మరో ఇంట్రెస్టింగ్ సీన్ చోటుచేసుకుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాగా.. వీరిద్దరి భేటీలో ఏ ఏ అంశాల గురించి చర్చించారన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేకెత్తిస్తోంది.అయితే.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి.. టికెట్ ఆశించిన భంగపడ్డారు. అనంతరం.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన సుమారు రెండు నెలల తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే.. హస్తం తీర్థం పుచ్చుకుని దాదాపు ఏడాది గడుస్తున్న వేళ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో చంద్రశేఖర్ రెడ్డి భేటీ కావటం ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేపింది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం తర్వాత చంద్రశేఖర్ రెడ్డి ఓమారు గాంధీభవన్‌కు వెళ్లగా.. ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అల్లుడు అల్లు అర్జున్ విషయం గురించి ఏమైనా మాట్లాడారా.. లేకపోతే రాజకీయ విషయాలు ఏమైనా చర్చించారా అన్నది ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సయయంలో డిసెంబర్ 24న కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లగా.. ఆవ్యవహారంపై చర్చించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ నిరాకరించడంతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. దీనిపై.. స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ జరుగుతుండగా చంద్రశేఖర్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఆయన బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్‌లో మాట్లాడారని.. మళ్లీ వచ్చి తనను కలుస్తానని చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.అయితే.. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి తన పాత మిత్రుడేనని, కాంగ్రెస్ వాది కూడా అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# మళ్లీ టీడీపీ గూటికి డొక్కా



గుంటూరు, ఫిబ్రవరి 7, ( మొన్నటి వరకు వైసీపీలో కొనసాగారు ఆ నేత. ఇటీవల పార్టీకి రాజీనామా అంటూ బయటకు వచ్చారు. త్వరలో టీడీపీలో చేరేందుకు ఆ నేత అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. తనకు పార్టీ అధినేత హామీ ఇచ్చారని, తన కోరిక నెరవేరబోతోందని కూడ ఆ నేత చెప్పేస్తున్నారు. అయితే తాజాగా జగన్ చేసిన 2.ా కామెంట్స్ పై ఆ నేత భగ్గుమన్నారు.గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ రాజకీయ ముఖచిత్రం లో సుపరిచితులే. ఇటీవల వైసీపీకి రాం రాం చెప్పిన మాణిక్య వరప్రసాద్ ఛాన్స్ దొరికినప్పుడల్లా.. జగన్ పై సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. జగన్ గురించి సంచలన కామెంట్స్ చేశారు ఆయన. డొక్కా మాట్లాడుతూ .. ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముగింపు పలకడం తనకు సంతోషంగా ఉందన్నారు.వర్గీకరణ అనుకూలంగా సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలిపిన డొక్కా మాణిక్య వరప్రసాద్, వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వెనుకబడిన పంబా, నేతగాని కుటుంబాలను మొదటి వరుసలో ఉంచాలని సూచించారు. అలాగే వర్గీకరణ విషయంలో మాదిగలు 75 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేశారని, అందుకు ఎన్నో కష్టాలను కూడా అనుభవించారన్నారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేసిన పోరాటాల ఫలితాలను, త్వరలోనే మాదిగలు అనుభవించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా మంద కృష్ణ మాదిగను.. దళితుల అంబేద్కర్ గా ఆయన అభివర్ణించారు.ఇక వైసీపీ, మాజీ సీఎం జగన్ లక్ష్యంగా మాజీ మంత్రి సంచలన కామెంట్స్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా తెలిపిన మాణిక్య వరప్రసాద్, దళితులను సర్వనాశనం చేసి పథకాలను ఇవ్వకుండా వారి జీవితాలలో హోలీ విస్తరి మిగిల్చిన ఘనుడు జగన్ అంటూ విమర్శించారు. లండన్ నుండి వచ్చిన తర్వాత జగన్ కు మతిభ్రమించిందని, 2.ా అంటూ పిచ్చిపిచ్చిగా మాట్లాడటం చూస్తుంటే పిచ్చి తగ్గినట్లు అనిపించడం లేదన్నారు. తక్షణమే జగన్ అత్యవసరంగా వైద్యశాలలో చూపించుకోవాలని డొక్కా హితవు పలికారువైసీపీ హయాంలో లక్ష కోట్లు మద్యం కుంభకోణంపై తక్షణమే కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, వైయస్ జగన్ తనకు ఇచ్చిన షాక్ నుండి నేటికీ తేరుకోలేదన్నారు. రాజకీయంగా తనను మోసం చేశారని, అలాగే 74 మంది రాజకీయ నేతల జీవితాలతో జగన్ ఆడుకున్నారని ఘాటుగా విమర్శించారు. రాబోయే రోజులలో గుంటూరు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని కోరికను టీడీపీ అధినేత చంద్రబాబు వద్ద ప్రస్తావించానని, అందుకు సానుకూలంగా స్పందన లభించిందన్నా

## గర్భిణిపై లైంగిక వేధింపులు.. కదులుతున్న ట్రైన్ నుంచి తోసేసిన కామాంధుడు

కుప్పం ఫిబ్రవరి 7; గర్భిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ కామాంధుడు.. కదులుతున్న ట్రైన్ నుంచి ఆమెను తోసేసిన దారుణ సంఘటన తమిళనాడు రాష్ట్రంలోని కేవీ కుప్పం స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. కోయంబత్తూరు, తిరుపతి ఇంటర్ సిటీ ఎక్స్?ప్రెస్ ట్రైన్?లో ఈ ఘటన జరిగింది. చిత్తూరుకు చెందిన ఓ మహిళా గర్భిణి.. ట్రైన్ లో బాత్రూమ్?కి వెళ్లిన సమయంలో హేమరాజ్ అనే వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.అయితే, సదరు మహిళ భయంతో అరుస్తున్నా.. వేధింపులకు పాల్పడ్డాడు హేమరాజ్.



స్థానిక గొల్లపూడి లోని బీసీ సంక్షేమ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ సవిత గారిని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందించిన ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ సి సావిత్రి అడ్వకేట్. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాలకు సంబంధించి తేదీని పొడిగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రజక సామాజిక వర్గం సంబంధించి , జీవో నెంబర్ 6, రజక వెల్ఫేర్ కమిటీని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఆదేశిస్తానని హామీ ఇచ్చారు, అదేవిధంగా జీవో నెంబర్ 25 వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఆసుపత్రిలో, హాస్టల్స్ లో, పోలీస్ శాఖలో, పెండింగ్ లో ఉన్న దోబీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రజకులకే అవకాశం కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా మంత్రి స్పష్టమైనటువంటి హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సి సావిత్రి ఈ సందర్భంగా తెలిపారు అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటనను త్వరలోనే ప్రారంభిస్తానని, రజకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

# రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఫిబ్రవరి 07 (శ్రీచక్ర ): రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధితఅధికారులనుఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లోరైల్వే అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణపనుల పురోగతిపైసంబంధితఅధికారులతోకలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదోని వద్ద నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కౌతాళం, ఆదోనిమండలాలలోనిఎరిగేరి,కుప్పగల్గ్రామాల్లోనిర్మించనున్నలెవెల్ క్రాసింగ్, పెద్దకడబూరు మండలంలోని గవిగట్టు గ్రామంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కకోసిగి మండలం ఇరంగల్ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, ఆదోని మండలంకడితోట గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, హాలహర్వి మండలం సాకిబండ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, కల్లూరుమండలంలక్ష్మీపురం గ్రామం సమీపంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్ ల పురోగతిపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి భూ సేకరణ,ఇతర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆదోని డివిజన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న లెవెల్ క్రాసింగ్ గేట్స్ ప్రాజెక్ట్స్ 201, 207 లను మే నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు ఆకస్మిక తనిఖీ



కర్నూలు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర): నగరంలోని వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్, ఇందిరాగాంధీ నగర్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను శుక్రవారం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆకస్మికతనిఖీచేశారు.సిబ్బందితప్పనిసరిగాసమయపాలన పాటించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు.

## నగరపాలక పిఆర్ఓ బదిలీ



కర్నూలు,ఫిబ్రవరి7(శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ సూపరింటెండెంట్, ప్రజా సంబంధాల అధికారి ఏ.వి. రమేష్ బాబు బదిలీ అయ్యారు. గూడూరు నగర పంచాయతీ కమిషనర్గా నియమిస్తూ, శుక్రవారం పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు కమిషనర్గా పనిచేస్తున్న బి.నాగరాజును కర్నూలు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య పర్యవేక్షకులుగా నియమించారు. కాగ గతంలో ఏ.వి. రమేష్ బాబు ఆళ్లగడ్డ, డోన్ మున్సిపాలిటీల్లో కమిషనర్గా పని చేశారు.

## క్రీడల్లో విజయం కోసం పోరాడాలి

– రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా



కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 7 (శ్రీ చక్ర ) : క్రీడ ఏదైనా విజయమే లక్ష్యంగా పోరాడాలని రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లాలోని 18 ఏళ్ల లోపు నెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా హాజరై మాట్లాడుతూ శారీరక, మానసిక ఫిట్నెస్ కు నెట్ బాల్ ప్రతీక అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత చురుకైన క్రీడల్లో నెట్ బాల్ ఉందన్నారు. కర్నూలు జిల్లా నెట్ బాల్ సంఘం వ్యవస్థాపకులు నాగరత్నమయ్య మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంలో జరిగే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు విజేతలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నెట్ బాల్ సంఘం అధ్యక్షుడు నాగేశ్వర బాబు, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, శిక్షకులు చరణ్, గీతాంజలి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చింతల ముని నల్లారెడ్డి స్వామికి భజన కార్యక్రమాలు,



ఎమ్మిగనూరు,(పెద్దకడమూర్) ఫిబ్రవరి,7( శ్రీ చక్ర):–మండల కేంద్రమైన పెద్దకడబూరులో మాల వీధి నందు వెలసిన శ్రీ శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల వారికి దశమి సందర్భంగా శుక్రవారం రోజు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉదయం స్వాముల వారికి కుంకుమార్చన,ఆకు పూజ, పంచామృతాభిషేకం ,పాలాభిషేకం, రుద్రభిషేకం వంటి పూజలతో అంగరంగ వైభవంగా శ్రీ చింతల ముని నల్లారెడ్డి స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం నుండి స్వాముల వారి ప్రసాదం,అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రిపూట స్వామి వారికి పేరుగాంచిన గాయకులచే భజన కార్యక్రమాలను నిర్వహించారు.

## శ్రీశైలంలో మహాశివరాత్రిఏర్పాట్లను సమీక్షించనున్న మంత్రివర్యుల బృందం

కర్నూలు ప్రతినిధి ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నంగం. 3.00లకు జరగనున్న సమావేశంలో గౌరవ మంత్రివర్యుల బృందం స్థానిక నంద్యాల పార్లమెంట్ సభ్యులు మరియు శ్రీశైలం శాసనసభ్యులతో కలసి మహాశివరాత్రి ఏర్పాట్లను సమీక్షించనున్నది. అన్నప్రసాద వితరణ భవన సముదాయం వద్ద గల కమాండ్ కంట్రోల్ రూములో (సిసి కంట్రోల్ రూము) ఈ సమావేశం జరుగనున్నది.రాష్ట్ర ఆర్థికమంత్రివర్యులుమరియు నంద్యాల జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర దేవదాయశాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్, హోంశాఖామంత్రివర్యులు శ్రీమతి వి. అనిత, న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖామాత్యులు శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్, రోడ్లు, భవనాలు, మౌలిక వసతులశాఖామాత్యులు శ్రీ బి.సి. జనార్ధనరెడ్డి ఆయా ఏర్పాట్లను సమావేశంలో సమీక్షించనున్నారు.

## అటహాసంగా టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం,

**చిరు వ్యాపారులకు రుణాలు అందించాలి,**
**టౌన్ బ్యాంక్ సేవలు పల్లెలకు విస్తరింప చేస్తాం,**
**విధేయతకు పట్టం కట్టిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,**
**కూటమిని గౌరవించి రాష్ట్రంలోనే ఎమ్మిగనూరులో టౌన్ బ్యాంక్ పాలకవర్గంలో బీజేపీ, జనసేన నాయకులకు చోటు,**









ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 7 (శ్రీ చక్ర):– ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంతో గొప్ప ఆలోచనతో పద్మశ్రీ మాచాని సోమప్ప నెలకొల్పిన ఎమ్మిగనూరు కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం శుక్రవారం అట్టహాసంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ చైర్మన్ గా ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ గా బండా నరసప్ప, డైరెక్టర్లుగా మహబూబ్ బాషా, రవికుమార్, వాల్మీక రాజు, వెంకటేశ్వర రెడ్డి, నరసింహులు, నవీన్ కుమార్, షాలేం, వెంకటగిరి, భీమేషులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంత గొప్ప ఆలోచనతో పద్మశ్రీ మాచాని సోమప్ప నెలకొల్పిన టౌన్ బ్యాంకును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వాలు మారిన కూడా ఎంతో పేరు పొందిన టౌన్ బ్యాంకు ముందుకు పోతుందన్నారు. అనుభవం, యువతరం, సామాజిక కోణంలో నూతన టౌన్ బ్యాంక్ పాలకవర్గం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో 2014 – 19 లో ఇదే చైర్మన్ గా ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లి ఎన్పిఏ ను 11 శాతానికి తీసుకొచ్చారని తెలిపారు. గత ప్రభుత్వంలో 11 శాతానికి ఉన్న ఔఖం ను 14 శాతానికి తీసుకొచ్చారని తెలిపారు. చిరు వ్యాపారులకు, చేనేత కార్మికులకు రుణాలు ఇచ్చి పాలకవర్గం మంచి నిర్ణయాలతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. టౌన్ బ్యాంక్ సేవలు పట్టణ పరిధిలోనే కాకుండా వివిధ పల్లెలకు కూడా విస్తరింప చేస్తామని తెలిపారు. అలాగే టౌన్ బ్యాంకు బిల్డింగ్ పై భవనాలు కట్టి స్కిల్ ఆక్టివిటీస్ పెట్టే విధంగా నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. సమాజ కోణంలో పరిశీలించిన తర్వాతే పాలకవర్గం ఏర్పాటు చేసిందని, రాష్ట్రంలోని కూటమి పాలనలో భాగంగా ఎమ్మిగనూరులో టౌన్ బ్యాంకు పాలకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పార్టీ జెండా మోసిన వారికి పదవులు ఇచ్చాము తప్ప జెండా మోసామని ముసుగులో మోసం చేసిన వ్యక్తులకు పదవులు ఇవ్వలేదని వాళ్లకి కడుపు మంటగా ఉంటుందన్నారు. టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నర్సప్ప గుమస్తా కాదని స్థానిక మూడో వార్డులో పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారని గుర్తు చేశారు. కొందరు గిట్టని వారు అసత్య ప్రచారాలు చేస్తారని వారి ప్రచారాలు పట్టించుకోవద్దన్నారు. సభ్యులకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి టౌన్ బ్యాంక్ పాలకవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ కిసాన్ మోర్చ అధ్యక్షులు, ఫతేపూర్ సిక్రీ ఎంపీ రాజ్ కుమార్ చాహర్ ను ఢిల్లీలో కలిసిన ఏపీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున



ఢిల్లీ అసెంబ్లీ 2025 ఎన్నికల నేపథ్యంలో బిజెపి మేనిఫెస్టో అంశాలతో వినూత్న ప్రచారం చేసిన ఏపీ బీజేపీ యువ నాయకులను బిజెపి జాతీయ కిసాన్ మోర్చ అధ్యక్షులు , ఫతేపూర్ సిక్రి ఎంపీ రాజ్ కుమార్ చాహర్ అభినందించడం జరిగింది.ఢిల్లీ సివిల్స్ పూర్వ విద్యార్థి మరియు బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ అన్న , బిజెపి జాతీయ యువ మోర్చ కోశాధికారి సాయి ప్రసాద్ ఆదేశాలతో ఢిల్లీ అసెంబ్లీ 2025 ఎన్నికల్లో ప్రచారంకు ఏపీ బిజెపి యూత్ లీడర్ గా రావడం జరిగింది. వినూత్న ప్రచారంతో బిజెపి మేనిఫెస్టో అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నగర వీధుల్లో స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయడం పట్ల ఏపీ బిజెపి యువ నాయకులను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఇన్నోవేషన్ మేనిఫెస్టో అంశాలతో ఎన్డీఏ కూటమి నరేంద్ర మోడీ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పరిపాలన నిర్ణయాలను ప్రజలకు తెలపడం పట్ల అందరినీ అభినందించి , మాకు ఆశీస్సులు ఇవ్వడం జరిగింది అని మీడియాతో బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున అర్జున్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ అసెంబ్లీ బిజెపి తరపున పోటీ చేస్తున్నటువంటి మాజీ ముఖ్యమంత్రి సాయిబు సింగ్ కుమారుడైనటువంటి పర్వేస్ సాహెబ్ సింహ్ తరపున ఢిల్లీ స్థానిక కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పై పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి పర్వేస్ సింగ్ కు ఢిల్లీ ప్రజలు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో వారిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశామని పేర్కొన్నారు.ఢిల్లీ అసెంబ్లీఎన్నికల్లో బిజెపి పార్టీ గెలవడం ఖాయం డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం అని ఏపీ బిజెపి యువ మోర్చ నాయకులు కొట్టె మల్లికార్జన మీడియాతో పేర్కొనడం జరిగింది. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బిజెపి ఫుల్ టైమర్ నమో శ్రీనివాస్ రాయల్, వినయ్ ప్రసాద్, ఢిల్లీ స్థానిక బిజెపి నాయకులు రమేష్ సంపంగి, సాయి, అజయ్, తదితరులు కలవడం జరిగింది.

## చెట్నీహళ్లి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై డిఎస్పీ విచారణ





మంత్రాలయం, ఫిబ్రవరి 7(శ్రీచక్ర) : చెట్నీహళ్లి స్మశాన వాటిక విషయంలో చెలరేగిన వివాదంలో తమకు ప్రాణహాని ఉందంటూ తరగం ప్రసాద్ తో కలిసి దళితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు అయిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై డిఎస్పీ ఉపేంద్ర బాబు శుక్రవారం విచారణ చేపట్టారు. మండల పరిధిలోని చెట్నీహళ్లి గ్రామంలో స్మశాన వాటిక ప్రక్కనే తమ ఇళ్ళు ఉన్నాయని అందువల్ల ఇక్కడ స్మశాన వద్దని వ్యతిరేకించిన నేపథ్యంలో బిసి వర్గాల ప్రజలు గత వందల సంవత్సరాల నుండి స్మశాన వాటిక అక్కడే ఉందని తగాదా పడి రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం పై తహసీల్దార్ ఎస్ రవి సిఐ రామాంజులు ఎస్సై శివాంజల్ సర్వే నిర్వహించి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. హరిజనులు ససేమిరా అంటూ జైభీమ్ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి సుమారు 50 మంది బిసి సామాజిక వర్గానికి చెందిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు ఎస్సై కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో డిఎస్పీ ఉపేంద్ర బాబు గ్రామ రెవెన్యూ అధికారి భీమయ్యతో ఇతర గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్సై శివాంజల్ ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల గాడ్జెయేట్, ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి సీనియర్ నాయకుడు మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల గాడ్జెయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం జనసేన బిజెపి ఎన్డీఏ తరపున పోటీ చేయు చున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు చౌదరి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యర్థులు ఎవరైనా ప్రగతికి ఓటు వేద్దాం తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వాంతో పండుగ 365 రోజులు తెనాలిలో నిర్వహించి నందమూరి తారక రామారావు గారితో నటించిన సహనటులు దర్శకులు నందమూరి అభిమానులకు ప్రతిరోజు ఒక అవార్డు ఇస్తూ కళాకారులను గౌరవించినటువంటి ఆలపాటి అందులో భాగంగా నాకు కూడ నందమూరి అవార్డు ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శనివారం 08 ఫిబ్రవరి 2025

## కుష్టువ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యం రాదు....!

**జిల్లా డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు**



రామచంద్రపురం, ఫిబ్రవరి 7(శ్రీచక్ర)కుష్టు వ్యాధిని ప్రారంభదశలో గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చునని జిల్లా పేరా మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తోటపేట సచివాలయం నందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొనసాగుతున్న స్పర్శ ప్రోగ్రాంలో జిల్లా డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ మాధవరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 13వ తారీకు వరకు స్పర్శ ప్రోగ్రాంలో భాగంగా ఆశా కార్యకర్తలంతా ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించి అంగవైకల్యం రాకుండా చూడాలని కోరారు .అదే విధంగా గత నెల 20 నుండి ప్రారంభమైన ఎల్సిడిసి కార్యక్రమం ఈనెల 13వ తారీకు వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు, ఎల్సిడిసి కార్యక్రమంలో జిల్లాలో ఇంతవరకు 12 కొత్త కేసులను గుర్తించి చికిత్స అందించడం జరిగింది చెప్పారు . అనంతరం ఆశా కార్యకర్తలు చేత కుష్టి వ్యాధిగ్రస్తులను ప్రారంభ దశలో గుర్తించి అంగవైకల్యం రాకుండా కృషి చేస్తానని ప్రమాణం చేయించారు . ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ సిహెచ్ సూర్యారావు, ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ కెప్టెన్ గా మోడరన్ విద్యార్థి హర్షతేజ.



రామచంద్రాపురం, ఫిబ్రవరి 7(శ్రీచక్ర)రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక పోటీలు పట్టణంలోని స్థానిక కృతివెంటి పేర్రాజు పంతులు క్రీడాప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ టీమ్ కి మోడరన్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న కొడమంచిలి హర్షతేజ కెప్టెన్ గా ఎన్నికయినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా జి. వి. రావు మాట్లాడుతూ ఈ నెల 8నుండి 11 వ తేదీ వరకు పిఠాపురంలో జరిగే రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ టీమ్ కి కెప్టెన్ గా హర్ష తేజ ఆడతాడని తెలిపారు. ఈ సందర్భంగా హర్షతేజని అధినేత జి. వి. రావు, రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. చక్రవర్తి, ప్రముఖ వైద్యుడు డాక్టర్. చెలికాని స్టాలిన్, హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి, ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు, హైస్కూల్ స్టాఫ్ ఆత్మీయంగా అభినందించారు. కెప్టెన్ గా హర్షతేజ ప్రతిభ చూపించి రామచంద్రపురం పట్టణానికి మంచి పేరు తీసుకుని రావాలని వారు ఈసందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేసారు.

## మత్స్యకారులకు జెట్టి నిర్మాణం కొరకు భూమి పరిశీలన




కోట ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) : కోట మండలంలోని గోవిందపల్లి గ్రామంలో మత్స్యకారుల జెట్టి నిర్మాణం కొరకు స్థానిక తహసీల్దార్ కటారి. జయ జయ రావు ఆధ్వర్యంలో సముద్ర తీరం సమీపంలో ఆయా భూమిని పరిశీలించారు. దీనితో రానున్న రోజుల్లో మత్స్యకారులకు పలు రకాల ఉపాధి ఉండవచ్చునని వారు భావిస్తున్నారు. తాహాసిల్దార్ తో పాటు మెరైన్ సబ్ ఇన్స్పెక్టర్ శివ సౌమ్య, ఫిషరీ డిపార్ట్మెంట్ రెడ్యానాయక్, మండల సర్వేయర్ గోపిరెడ్డి, విలేజ్ సర్వేయర్ బ్రహ్మయ్య, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ నాగరాజు, విఆర్ఓ వెంకటేశ్వర్లు, స్థానిక మత్స్యకారులు ఉన్నారు.

## ఆత్మకూరులో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన



ఆత్మకూరు. ఫిబ్రవరి 7.( శ్రీ చక్ర)ఈనెల 9న ఆత్మకూరులో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు.... చకచకా ఏర్పాట్లు మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమానికిహాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, సవిత, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు మంత్రుల పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి ఆనం. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి, విద్యార్థులతో కలిసి మంత్రుల సహపంక్తి భోజనాలు, పాత్రికేయుల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రిబాలికల తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, వంటగది, ఫర్నిచర్ మొదలైన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి టిడ్కో గృహ సముదాయాలకు సంబంధించి రాష్ట్రంలోనే మొట్టమొదటి రామాలయం ఆత్మకూరు టిడ్కో కాలనీలో ఏర్పాటు... భూమి పూజకు ఏర్పాట్లు పరిశీలించిన మంత్రిఆత్మకూరులో నూతనంగా నిర్మించనున్న పంచాయతీరాజ్ అతిథి గృహ భవనానికి సంబంధించి శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించి మంత్రి ఆత్మకూరులో ప్రారంభానికి ముస్తాబైన ఆర్ అండ్ బి అతిథిగృహాన్ని సందర్శించి, ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రిఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మంత్రుల పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

## ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగం ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఉపయోగించుకోవాలని కోరిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారినేని రామకృష్ణ.




ఉదయగిరి/వరికుంటపాడు ఫిబ్రవరి 7(శ్రీ చక్ర) రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలను మంజూరు చేసిందని తెలియజేశారు. మండలంలోని ప్రజలు అందరూ ఇంకుడు గుంతలను ఉపయోగించుకోవాలని మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక స్వగ్రామంలో ఇంకుడు గుంతలపై ప్రజలకు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో ఇంకుడు గుంతలు మంజూరు అయ్యాయని అన్నారు. ఇంకుడు గుంతలు తొవ్వుకోవడం ద్వారా మన ఇంటిలోనే మురుగునీరు మన ఇంటి నుండి వచ్చే ప్రతి నీటి బిందువు ఇంకుడు గుంతల ద్వారా ఒడిసిపెట్టి భూగర్భ జలాలు పెంచుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇంటిలోని వాష్ రూమ్ నీటిని , అంట్లు కడుక్కునే నీటిని ఇంకుడు గుంతలకు మళ్లించడం ద్వారా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మురుగునీరు దుర్వాసన లేకపోవడం అంతేకాకుండా దోమలు వంటివి ప్రలోభక్కుండా కాపాడుతుందని తద్వారా మనకు అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఇంకుడు గుంతలకు సుమారు ఐదువేల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. మనకు ఇంకుడు గుంతలు ద్వారా ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించడమే కాకుండా మన యొక్క ఇంటి లోని నీటిని ఒడిసిపెట్టి తద్వారా భూగర్భ జలాలని పెంచుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మంజూరైనటువంటి ప్రతి లబ్ధిదారులు ఇంకుడు గుంతలు తీసి మన పంచాయతీలో ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఉత్తమ పంచాయతీ గా తీర్చిదిద్దే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లంపాటి కొండప నాయుడు తెదేపా గ్రామ ఎస్టీ సెల్ నాయకులు అల్లూరి మాల్యాద్రి, మాలకొండయ్య , శీను, వరలక్ష్మి ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాపు ఐక్యత గ్రూపు సభ్యులు...!

**చీర ,బంగారపు సూత్రం అందజేసిన కాపునేత మాగాపు గ్రూపు ద్వారా ఆడబిడ్డ పెళ్లికి 25 వేలు ఆర్థిక సహాయం**





రామచంద్రపురం, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గ కాపు ఐక్యతా గ్రూపు ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తూ పలు నిరుపేద కుటుంబాలను ఆపదలో అందుకుంటూ ముందుకు దిగ్విజయంగా వెళుతున్న తరుణంలో మరో అడుగు ముందుకేసి నిరుపేదల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం చేయాలన్న సంకల్పంతో నడుంబిగించింది. దీంతో రామచంద్రపురం మండలం అన్నాయిపేట గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పెండ్లి కుమార్తె వివాహానికి రామచంద్రపురం నియోజకవర్గ కాపు ఐక్యతా గ్రూపు ద్వారా సేకరించిన రూ. 25,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సీనియర్ న్యాయవాది ,కాపు నేత మాగాపు అమ్మిరాజు తన వంతు ప్రత్యేకంగా పెండ్లి కుమార్తెకు చీర, బంగారపు సూత్రం, మెట్టెలు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మాగాపు అమ్మి రాజు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుపేదల ఆదుకోవాలని ఉద్దేశంతో గత కొద్ది సంవత్సరాలు క్రితం కాపు ఐక్యత గ్రూపు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని, తద్వారా గ్రూపులో సభ్యులందరూ స్పందించి ఎప్పటికప్పుడు ఆర్థికంగా సహాయపడుతూ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుంది అన్నారు. దీంతో నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డలు వివాహాలకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలనే నిర్ణయంతో గ్రూప్ సభ్యులు అందరూ ఏకతాటిపైకి వచ్చి స్పందించిన తీరు మరింత బలంగా కాపు ఐక్యత గ్రూప్ కి చేకూరిందన్నారు. తొలిప్రయత్నం లోనే తాము ఐక్యత గ్రూపు ద్వారా 25 వేల రూపాయలు సేకరించి అందజేయడం జరిగిందని ఇది తమకు ఎంతో ఆనందం కలిగిస్తుందని ఈ సందర్భంగా మగాపు చెప్పుకొచ్చారు. రామచంద్రపురం కాపు ఐక్యత గ్రూపు తరపున ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు ఐక్యతా గ్రూపు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## నిధులు పురుగు మందులు పంపిణీపై అవగాహన సదస్సు.





రామచంద్రపురం, ఫిబ్రవరి 7(శ్రీచక్ర)రామచంద్రపురం మున్సిపల్ హై స్కూల్ రత్నం పేట నందు నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా మండలము లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో, అంగన్వాడి టీచర్లతో, వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ అధికారి డాక్టర్ ఎన్ ప్రశాంతి గోడపత్రికను ఆవిష్కరించారు .నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమం ఈనెల ఫిబ్రవరి 10వ తారీఖున సోమవారం అన్ని అంగన్వాడి లలోను, పాఠశాలల్లోనూ,, కళాశాలలోను 1-19 సంవత్సరంల వయసుగల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు భోజనం అనంతరం మ్రింగించాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ మాత్రలు వేసుకొనుట వలన పిల్లల్లో నులిపురుగులను నిర్మూలించవచ్చని అందువలన పిల్లల్లో రక్తహీనతను నివారించవచ్చు అని తెలిపారు. డాక్టర్ డి. హేమ సుధీర్ మాట్లాడుతూ పిల్లల యొక్క చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రమైన నీటిని ఆహారాన్ని తీసుకోవాలని ,బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయరాదని తెలిపారు. డాక్టర్ డివిఎస్ వీరభద్రారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తారీఖున మాత్రలు పొందలేని పిల్లలు ఫిబ్రవరి 17వ తారీఖున మాప్అప్ రోజుగా పిల్లలకు మ్రింగించాలని తెలిపారు తెలిపారు. జి కమల్ శేష్ డివిజనల్ సూపర్వైజర్ మాట్లాడుతూ రామచంద్రపురం మండల పరిధిలో 91 అంగన్వాడీ సెంటర్లలో ,102 పాఠశాలల్లో ,12 టెక్నికల్ , నాన్ టెక్నికల్ కళాశాలలో మొత్తము 23,265 పిల్లలకు ఆల్బెం డజోల్ మాత్రలు . మ్రింగిస్తారురని తెలిపారు . ఈ కార్యక్రవ ంలో టీ వీర రాఘవ రెడ్డి , వి. నాగేశ్వరి , ఉపా ధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ సిటీ సాగు రైతుల భూముల నష్టపరిహారంలో సంతోషం కొమారి.

వెంకయ్య గౌడ్ ఆధ్వర్యంలో నారా. చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ లకు పాలాభిషేకం చేస్తున్న క్రిష్ సిటీ రైతులు



కోట ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) : క్రిస్ సిటీ సాగు రైతుల భూముల నష్టపరిహారం ఎకరాకు 8 లక్షలు రూపాయలను ప్రకటించడం సంతోషదాయకంగా ఉందని కొమారి వెంకయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని గున్నంపడియ గ్రామం వద్ద ఆయా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమారి. వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ క్రిష్ సిటీ సాగు రైతులకు సంబంధించిగురువారం జరిగిన కేబినెట్ మీటింగ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు ప్రకటించిన భూ నష్ట పరిహారం ఎకరా కు ఎనిమిది లక్షలు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గున్నంపడియ గ్రామం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి,గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం. సునీల్ కుమార్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ లకు సాగు రైతులు కొమారి వెంకయ్య అధ్యర్యంలో వాటంబేటి. చెంగలరావు,కోమారి శివకృష్ణ, చల్లా. సురేష్, ఉమ్మడి కృష్ణవేనయ్య, ఉమ్మడి రాజా,కావలి అనొక్,కుమారి రామయ్య,కల్తీరెడ్డి పెద్ద రమణయ్య, వెంకటయ్య,నడవల వేంకటేశ్వర్లు, కుమారి. భాస్కర్,ఇనుగుంట వెంకటసుబ్బయ్య,ఇంగిలాల వెంకటరమణయ్య సాగు రైతులు పాల్గొని సంతోషం వ్యక్త పరుస్తూ సాగు రైతులు తరుపున పాలాభిషేకం చేయడం జరిగింది.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు 12 వరకు పెంపు

కోట ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) : ప్రభుత్వం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ రుణాలును అర్హులందరికీ అందజేయడానికి లబ్ధిదారుల నుండి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈనెల 12వ తేదీ వరకు పెంచడం జరిగిందని స్థానిక ఎంపీడీవో ఏకొల్లు. వేణు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈనెల 12 లోపు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ఒక ప్రకటనలో వెల్లడించారు.

## పేదల గుండెకు భరోసా ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం....!

**అన్ని ప్రభుత్వ మండల ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి**

**నియోజకవర్గం ఎంబీసీ సంఘం అధ్యక్షులు యాట్ల**

రామచంద్రపురం, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర)పేదలకు గుండు పోటు వస్తే ప్రభుత్వం ఉచితంగా అందజేసే 45 వేల రూపాయలు విలువైన ఇంజక్షన్ అన్ని మండలాల ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉంచాలని రామచంద్రపురం నియోజకవర్గ మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు కోరారు. దీంతో ఆయన పేదల గుండెకు భరోసాపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అభినందనలు ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ గుండెపోటు వస్తే రూ. 45 వేలు విలువైన ఇంజెక్షన్ ను ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా చేస్తారన్న ప్రకటన పై హర్షం వ్యక్తం చేశారు. అయితే ఇంజెక్షన్ దొరికే ఆసుపత్రులు కేవలం కాకినాడ జిల్లాకు సంబంధించిన ఆసుపత్రుల్లో దొరుకుతుందని అలాకాకుండా కోనసీమ జిల్లాలో కూడా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,ఏరియా ఆసుపత్రుల్లో కూడా ఈ ఇంజెక్షన్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చెయ్యాలని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ని నాగేశ్వరరావు కోరారు. ఈ ఇంజెక్షన్ అందుబాటులో ఉండటం వలన ఆర్థిక స్తోమత లేనివారు కార్పొరేట్ హాస్పిటల్ కి వెళ్ళి వైద్యం చేయించుకోలేని పరిస్థితి లేని వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కావున [redacted]



# ఎలుకలు నివారణ సామూహికంగానే సాధ్యం...!

**మండల వ్యవసాయ అధికారి అశోక్.**
**కాజులూరులో ఉచితంగా ఎలుకల మందు పంపిణీ**
**3400 మంది రైతులకు 81 కజీల బ్రమోడియోలన్ మందు పంపిణీ**









కాజులూరు, ఫిబ్రవరి 7( శ్రీచక్ర)ప్రస్తుత సీజన్లో రైతులకు అధిక నష్టాన్ని కలుగజేసే ఎలుకలు నివారణ సామూహికంగానే సాధ్యపడుతుందని ఇందుకోనం రైతులంతా ఒకేసారి తయారుచేసిన ఎరను వినియోగించుకోవాలని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండల పరిధిలో గల 26 గ్రామాల్లో పరిదిలో సుమారు 3400 మంది రైతులకు తయారు చేసిన ఎలుకల మందుని ఉచితంగా పంపిణీ చేశారు .ఈసందర్భంగా ఏఓ అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం మండల గ్రామాల్లో వరి పంటపై ఎలకల బెడద ఎక్కువగా ఉందని రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ ఎలుకల నివారణ కొరకు బ్రమోడయోలన్ మందును ఉచితంగా సరఫరాచేసిందన్నారు. మండల పరిధిలోని పలు 81 కేజీల మందుని ఎరగా తయారు చేసి 23 రైతు సేవా కేంద్రాల వద్దఈ ఎర మందును ఎలా తయారు చేసుకోవాలో ఆర్ బి కే సిబ్బందికి అధికారులు శిక్షణ ఇచ్చన రీతిలో తయారు చేసి అందజేయడం జరిగిందని తెలిపారు. ఇలా చేయడం ద్వారా ఎక్కువ శాతం ఎలుకలు నివారణ సాధ్యమవుతుందని అశోక్ వివరించారు.

# నేడు ద్రాక్షారామంలో ఒకే వేదికపై దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవం

## కార్యనిర్వాహణాధికారిణి దుర్గా భవాని.




రామచంద్రపురం, ఫిబ్రవరి7(శ్రీచక్ర) స్థిరవారం రాత్రి 11:05 ని కు ఒకే వేదికపై శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారికి శ్రీలక్ష్మి సమేత శ్రీ నారాయణ స్వామి వారికి శ్రీ చండికా సమేత సూర్యశ్వర స్వామి వారికి పాంచానిక ధ్వజారోహణ దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూరైయినట్లు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారిని అల్లు వెంకట దుర్గ భవాని పేర్కొన్నారు. ఈమేరకు ఆమె శుక్రవారం స్థానిక విలేఖరులకు విషయం తెలియజేశారు.ఈసందర్బంగా ఆమే మాట్లాడుతూ ఈ భక్తకోటి యావన్మంది ఈ దివ్య కళ్యాణ మహోత్సవములలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

# డ్వాక్రా సంఘాల్లా పురుషులకూ పొదుపు సంఘాలు..

విశాఖపట్టణం, ఫిబ్రవరి 7(శ్రీచక్ర), మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీడీపీ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారు. తద్వారా మహిళలకు ఎంతో మేలు జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారినా డ్వాక్రా సంఘాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఇదే తరహాలో పురుషులకూ స్వయం ఉపాధి అండగా నిలవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పురుషులకూ పొదుపు సంఘాల ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విజయవాడ, విశాఖపట్టణంలో మూడు వేల సంఘాలను ప్రయోగాత్మకంగా ఈ ఏడాది ఏప్రిల్ లో ప్రారంభించనున్నారు. అయితే, గత నెలలో వెయ్యి సంఘాలు ఏర్పాటు కాగా.. మార్చి నెలాఖరు నాటికి మరో రెండువేల సంఘాల ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారు.పురుషుల్లో పొదుపు అలవాటు చేయించాలన్న ఉద్దేశంతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అసంఘటిత కార్మికుల ఆర్థిక, సామాజికాభివృద్ధి కోసం వీటిని రూపొందిస్తున్నారు. జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (ఎన్ యూఎల్ఎం) 2.0 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 25నగరాల్లో పురుషులతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా ఏపీలో విజయవాడ, విశాఖపట్టణంలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.. గ్రామాల నుంచి నగరాలకు ఉపాధి కోసం తరలివస్తున్న కూలీలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే. సంఘాల ఏర్పాటు ద్వారా పురుషుల్లో పొదుపు అలవాటు చేయించడంతోపాటు బ్యాంకుల నుంచి రుణాలిప్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కేంద్రం ఈ కార్యక్రమాన్ని అమలు చేయనుంది.భవన నిర్మాణ పనులపై ఆధారపడే కార్మికులు, జొమాటో వంటి సంస్థల తరపున ఆహారం, కూరగాయలు, నిత్యావసర సరఫరా చేసే గిగ్ కార్మికులు, ఆటో, రిక్షా, తోపుడుబళ్ల కార్మికులు, వృద్ధులు, పిల్లల సంరక్షణ కేంద్రాల్లో, ఇళ్లలో పనిచేసేవారు. వీధుల్లో చెత్త సేకరించే కార్మికులు పురుషుల పొదుపు సంఘాల్లో చేరేందుకు అర్హులు. ఒక్కో సంఘానికి గరిష్ఠంగా ఐదుగురు సభ్యులు ఉంటారు. ప్రతీనెలా సమావేశమై ఒక్కో సభ్యుడు కనిష్ఠంగా రూ.100 చొప్పున పొదుపు చేయాల్సి ఉంటుంది. తొలిదశలో పురుషుల పొదుపు సంఘాలకు సంబంధించి 2841 గ్రూపులను నెలకొల్పాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజల నుండి సైతం అనూహ్య స్పందన లభిస్తోంది. నెల రోజుల్లోనే 1028 పురుషుల సంఘాలు ఏర్పడడంతో, మార్చి 31 నాటికి తమ టార్గెట్ ను పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ప్రధానంగా పురుషుల పొదుపు సంఘాల ద్వారా రోజువారి కూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.అయితే పురుషుల పొదుపు సంఘాలలో ఎవరైనా చేరెందుకు కొన్ని నిబంధనలను ప్రభుత్వం ప్రకటించింది. 18 నుండి 60 ఏళ్ల మధ్యగల వయసు గలవారు అర్హులని, ఐదుగురు పురుషులు కలిసి ఒక గ్రూపుగా ఏర్పాటు కావచ్చు. అలాగే గ్రూపులో సభ్యుడిగా చేరే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ప్రతినెలా కనీసం రూ. 100 నుండి రూ. 1000 వరకు పొదుపు చేసే అవకాశం ఈ సంఘానికి కలుగుతుంది. ఆరు నెలల తర్వాత రివాల్వింగ్ ఫండ్ కింద ప్రభుత్వం.. రూ. 25 వేలు అందజేయనుంది. ఆసక్తి కలిగిన పురుషులు స్థానిక మెప్మా కార్యాలయ సిబ్బందిని సంప్రదిస్తే చాలు పురుషుల పొదుపు సంఘం గ్రూపు ఏర్పాటు చేస్తారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి "పేరాబత్తుల" విజయం కోరుతూ మంత్రి సుభాష్ విస్తృత ప్రచారం

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపు.**





రామచంద్రపురం, ఫిబ్రవరి 7(శ్రీచక్ర)ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం విస్తృత పర్యటన చేపట్టారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకు విద్యావంతులంతా కృషి చేయాలని కోరారు. తొలుత శుక్రవారం రామచంద్రపురంలోని వివిఎస్ఎం కళాశాలలో సిబ్బందిని, విద్యార్థులను కలిసి కూటమి అభ్యర్థి రాజశేఖర్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం అన్నయ్య పేట, తోటవారి వీధి, గుబ్బలవారి పేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం చేకూరుస్తుందని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విద్యావంతులు కూటమి పక్షాన నిలబడి సంపూర్ణ మద్దతు ఇచ్చారని, అదే వరవడి కొనసాగించి కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు, సేవాగుణం కలిగిన రాజశేఖర్ ను బలపరచాలని కోరారు. రాష్ట్ర పురోభివృద్ధిని కోరుకునే విద్యావంతులంతా కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఊహించని రీతిలో రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా సాగుతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన స్వర్ణాంధ్ర విజన్ -2047 దిశగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావులు మాట్లాడుతూ బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు గ్రామ గ్రామాన, ప్రతీ ఓటరును కలిసి కూటమి ప్రభుత్వ లక్ష్యం, గత ఎనిమిది నెలల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరిస్తూ ఓటు అడగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లారికి లైన్ క్లియరేనా

తిరుపతి, ఫిబ్రవరి 7(శ్రీచక్ర),వైసీపీ రాజ్యసభ పదవికి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. దీంతో త్వరలో రాజ్యసభకు ఎన్నిక జరగనుంది. అయితే దీనికి సంబంధించి ఇప్పటికే బీజేపీ తన ఖాతాలో వేసుకునేందుకు సిద్ధమవ్వడానికి సిద్ధమవుతుంది. కానీ టీడీపీ నేతలు కూడా ఈ పోస్టుపై ఆశలు పెట్టుకున్నారు. 2028 జూన్ 21 వరకూ పదవీ కాలం ఉండటంతో దీనిపై నేతలు ఆశలు పెట్టుకున్నారు. చంద్రబాబు వద్దకు పైరవీల కోసం వస్తున్నారు. అయితే ఇది ఇప్పటికే బీజేపీకి ఫిక్స్ అయిందన్న ప్రచారంతో నేతలు డీలా చేస్తున్నారు. త్వరలోనే రాజ్యసభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడుతుందని చెబుతున్నారు. అయితే ఈరోజు జగన్ మీడియా సమావేశంలో ఒక ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారురాజ్యసభ సభ్యులు రాజీనామా చేయడంపై ఆయన స్పందిస్తూ మరికొందరు కూడా వెళ్లే అవకాశముందని అంటున్నారని అనడంతో ఇంకా ఉన్నారా? అన్న అనుమానం బయలుదేరింది. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన పోస్టు మాత్రం బీజేపీ నేతలు తమకు కావాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. అయితే ఆ పార్టీ ఎవరిని నిలబెడుతుందన్నది ఇంతవరకూ బయటకు రాలేదు. మెగాస్టార్ చిరంజీవి అని, మాజీ ముఖ్యమంత్రినల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని పలు రకాలుగా ప్రచారం జరుగుతుంది. అయితే వీరిద్దరూ కాకుండా కొత్త వారికి పార్టీని నమ్ముకుని సుదీర్ఘకాలం నుంచి ఉన్నవారికి ఇచ్చే ఛాన్స్ ఉందని కూడా తెలుస్తుంది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. బీజేపీ అగ్రనాయకత్వం ఎవరి పేరు ఖరారు చేసినా కూటమి ప్రభుత్వం దానిని కాదనే అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వంతో ప్రస్తుతం అవసరం ఉన్న నేపథ్యంలో టీడీపీ, జనసేనలు బీజేపీ అభిప్రాయానికి తలవంచే పరిస్థితులు ఉన్నాయి. అసలు విజయసాయిరెడ్డి రాజీనామా చేయడానికి తామే కారణమని, అందుకే తమకే ఈ స్థానం కావాలని ఇప్పటికే కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు స్పష్టం చేసింది పేరును పరిశీలించాలని అధినాయకత్వాన్ని కోరినట్లు తెలిసింది. అయితే ఈ పోస్టు ఎవరికి వెళుతుంది? ఎవరిని చివరకు ఎంపిక చేస్తారు? ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ గానే కనిపిస్తున్నా, బీజేపీకే దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం.

# మూడు పథకాలకు డేట్ ఫిక్స్...

నెల్లూరు, ఫిబ్రవరి 7,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు అవుతుంది. దీంతో త్వరలో మూడు పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం రెడీ అయింది. వరసగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధమయింది. ముఖ్యమైన పథకాలను గ్రౌండ్ చేయబోతున్నట్లు మంత్రి వర్గసమావేశంలో ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఖజానా ఖాళీ కావడంతో వెంటనే కొన్నిపథకాలను అమలు చేయలేకపోయామని చంద్రబాబు వివరించారు.ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పింఛను మొత్తాన్ని అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే నాలుగు వేలరూపాయలను అందించడం ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు.మరో ముఖ్యమైన మూడు పథకాలను గ్రౌండ్ చేయడానికి రెడీ అవుతున్నామని కూడా చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం నిధులను వచ్చే జూన్ నెల నుంచి ప్రారంభించనున్నారు. విద్యాసంవత్సరం వేసవి సెలవుల అనంతరం ఒక్కొక్కరికీ పదిహేను వేలరూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నప్పటికీ అందరికీ ఈ పథకం అమలుచేస్తామని మాట ఇవ్వడంతో అందరికీ ఇవ్వాలని నిర్ణయించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఎంపిక చేయాలని, అనర్హులు ఎవరూ ఇందులో ఉండకుండా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కూడా మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కోరారు. ప్రజాధనం వృధా కాకూడదన్న అభిప్రాయంతోనే అనర్హులను పథకాల నుంచి తొలగించాలని ఆయన తెలిపారు.ఇక మరో ముఖ్యమైనది రైతులకు అన్నదాత సుఖీభవ కూడా పథకాన్ని కూడా మే నెల నుంచి అమలు చేయనున్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా రైతుల ఖాతాల్లో ఇరవై వేల రూపాయల నగదును జమ చేయాలని భావిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే ఈ సాయంతో రైతులు విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేస్తారని, అందుకే వారికి అవసరమైన సమయంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి విధివిధానాలను కూడా ఖరారుచేయాలని సంబంధిత శాఖ అధికారులను ,మంత్రిని ఆదేశించారు. ఇక మూడో పథకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉగాది నుంచి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఉచిత బస్సు పథకం పకడ్బందీగా అమలుచేయాలని, ఎవరికీ నష్టం కలగకుండా దానిని అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక ఏప్రిల్ నెలలో మత్స్యకార భరోసాను ఇవ్వాలనికూడా చంద్రబాబు నిర్ణయించారు.

జగన్ ఫైర్..బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ అని ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ అమలు చేయలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కడం పెద్ద పనా? ముసలావిడ కూడా నొక్కుతుందని చెప్పిన చంద్రబాబు దానిని నొక్కలేకపోతున్నారన్నారు. బాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారంటీ అన్న రీతిలో తయారైందన్నారు. రొటీన్ గా కథలు చెప్పడమే తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీలకు గ్యారంటీ అంటూ ఇంటింటికీ బాండ్లను కూడా పంపించారని ఎద్దేవా చేశారు. అమలు చేయలేకపోతే చొక్కాలు పట్టుకుని నిలదీయమన్న కూటమి నేతలను ఇప్పుడు ఏం చేయాలని జగన్ ప్రశ్నించారు. ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలి? అని జగన్ నిలదీశారు. 80,820 కోట్ల రూపాయలు ఈ తొమ్మిది నెలల్లోనే ఈ ప్రభుత్వం చేసిందన్నారు. అమరావతి పేరుతో మరో యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు చేయడానికి సిద్ధంగా ఉందని జగన్ అన్నారు. చేసిన అప్పులు, చేయబోయిన అప్పులు, మార్క్ ఫెడ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా ఎనిమిది వేల కోట్ల రూపాయలు అన్నీ కలిపితే లక్షా నలభై వేలకోట్ల రూపాయలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లేదని, తాము గతంలో ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయలేదని జగన్ అన్నారు. అమ్మవొడి పాయె.. వసతి దీవెన పాయె... ఫీజు రీఎంబర్స్ మెంట్ పాయె.. అంటూ జగన్ ఎద్దేవా చేశారు. వాహనమిత్ర, నేతన్నల నేస్తం, కాపు నేస్తం, లా నేస్తం వంటి గత పథకాలన్నీ ఆపేశారని జగన్ మండిపడ్డారు. మరి 1,40 లక్షల కోట్ల అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని జగన్ ప్రశ్నించారు.వాలంటీర్లను ఎలా మోసం చేశారో.. ప్రభుత్వ ఉద్యోగులను కూడా అలాగే మోసం చేస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. పదిహేడు మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించాలని ఈ ప్రభుత్వం సిద్ధమయిందన్నారు. పేదలకు ఉచిత వైద్యం కూడా అందించే వాటిని ప్రయివేటు పరంచేస్తుందని జగన్ అన్నారు. తమ హయాంలో పోర్టులను నిర్మించామని చెప్పారు. తొమ్మిదినెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రికార్డులు బద్దలు కొట్టాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతం ఎప్పుడు ఇచ్చారో చెప్పాలంటూ జగన్ అన్నారు. సంపద సృష్టించడమంటే తన వారి ఆస్తులను పెంచుకోవడమే నని జగన్ మండి పడ్డారు. రూపాయి ఆదాయం లేకపోగా, ఇసుక ధర డబల్ అయిందన్నారు. చంద్రబాబు నాయుడు జేబులో సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఆదాయం ఆవిరి అయిందన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియా వన్డే కెప్టెన్సీలో బిగ్ ట్విస్ట్!.. తెరపైకి ఎవరూ ఊహించని పేరు!!

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు సానుకూల ఫలితాలు రాకపోతే జట్టులో భారీగా మార్పులు ఉంటాయని తెలిసింది. పైగా రోహిత్ శర్మ తర్వాత టీమిండియా టెస్ట్, వన్డే కెప్టెన్ ఎవరన్న విషయంపై ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే రోహిత్ వన్డేలకు గుడ్ బై చెప్పాక.. వైస్ కెప్టెన్ గా ఉన్న గిల్ కే సారథ్య బాధ్యతలు అప్పగిస్తారని అంతా అనుకుంటున్నారు. కానీ ఇప్పుడు తాజాగా అందిన సమాచారం ప్రకారం హార్దిక్‌ను వన్డేలకు కెప్టెన్‌గా నియమిస్తారని తెలిసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు మంచిగా



రాణిస్తే సారథ్య బాధ్యతలు ఇవ్వొచ్చని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి."హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హార్దిక్ పాండ్యను వైస్ కెప్టెన్‌గా నియమించాలని అనుకున్నారు. కానీ.. రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్ మాత్రం శుభ్‌మన్ గిల్ ను ఎంపిక చేశారు. అయితే టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్ గా ఉన్నప్పటికీ.. అతడి ఫామ్ ఇబ్బందికరంగా మారింది. కాబట్టి టీ20 కెప్టెన్సీని హార్దిక్ కు ఇచ్చే అవకాశం ఉంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ప్రదర్శన, ఫలితం పైనే కెప్టెన్సీ ఎవరికీ అప్పగించాలనేది ఆధారపడి ఉంటుంది. రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించొచ్చు. కాబట్టి ఛాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్ మంచి ప్రదర్శన చేస్తే వన్డే కెప్టెన్సీని అయినా హార్దిక్ కు ఇవ్వొచ్చు. ఎలాగో గిల్ డిప్యూటీగా ఉంటాడు. పైగా హార్దిక్‌కు అన్యాయం జరిగిందనే భావన.. బీసీసీఐలోని పలువురి సభ్యులకు ఉంది. అందుకే పాండ్యకు వన్డే బాధ్యతలు ఇస్తారు." అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.ఛాంపియన్స్ ట్రోఫీ ముందు కీలక వన్డే సిరీస్‌లో టీమిండియా మంచి ప్రదర్శన కనబరుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. శుభ్‌మన్ గిల్ (87), శ్రేయస్ అయ్యర్ (59), అక్షర్ పటేల్ (52) బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించారు. బౌలింగ్‌లో రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా మెరుగైన ప్రదర్శన చేశారు.


## సన్ రైజర్స్ అదరహో.. ఫైనల్ కు దూసుకెళ్లిన కావ్యపాప టీమ్

సౌతాఫ్రికా టీ20 లీగ్-2025లో టైటిల్ లక్ష్యంగా దూసుకెళ్తోన్న డిఫెండింగ్ ఛాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్ మరో అడుగు ముందుకేసి ఫైనల్ కు దూసుకెళ్లింది. తాజాగా జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్ లో పార్ల్ రాయల్స్ జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించి వరుసగా మూడోసారి ఫైనల్ బెర్త్ ను కన్ఫామ్ చేసుకుంది. అయితే ఈ ఈస్టర్న్ కేప్ జట్టు.. ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యానికే చెందినదే కావడం విశేషం.176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్.. కేవలం రెండు వికెట్లే



కోల్పోయి 19.2 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించింది. ఓపెనర్ టోనీ డి జోర్జి ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. 49 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సల సాయంతో 78 పరుగులు చేశాడు. జోర్డాన్ హెర్మాన్ 48 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సల సాయంతో 69 అజేయ పరుగులు చేశాడు. రాయల్స్ బౌలర్లలో మఫాక, దునిత్ వెల్లలాగే తలో వికెట్ తీశారు.అంతకుముందు బ్యాటింగ్ కు దిగిన పార్ల్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. రూబిన్ హెర్మాన్ 53 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సల సాయంతో 81 అజేయ పరుగులు చేశాడు. ఓపెనర్ లువాన్-డ్రే ప్రిటోరియస్ (59) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో మార్కో జానెనన్, మార్‌క్రమ్, బార్ట్‌మన్ తలో వికెట్ దక్కించుకున్నారు.శనివారం(ఫిబ్రవరి 8)న ఫైనల్ పోరు జరగనుంది. ఈ తుది పోరులో సన్‌రైజర్స్, ఎంఐ కేప్‌టౌన్ జట్లు తలపడనున్నాయి. ఇప్పటికే తొలి రెండు సీజన్లలోనూ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఛాంపియన్ గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మూడో సారి కూడా టైటిల్ ను ముద్దాడాలని పట్టుదలతో ఉంది

## పీటర్సన్‌ను భలే ఆటపట్టించిన కోహ్లీ .. అభిమానుల మనసు దోచిన



భారత క్రికెట్ తో పాటు టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీతో ఇంగ్లాండ్ మాజీ స్టార్ కెవిన్ పీటర్సన్ కు మంచి అనుబంధం ఉంది. ఇప్పటికే చాలా సార్లు విరాట్ పై ప్రశంసలు కురిపిస్తూ, అతడికి మద్దతుగా కూడా నిలుస్తుంటాడు పీటర్సన్. అయితే తాజాగా వీరిద్దరి అనుబంధం ఎంత గట్టిదో తెలియజేసేలా ఓ వీడియో బయటకు వచ్చి క్రికెట్ అభిమానుల మనసు దోచుకుంటోంది.ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ లో మోకాలి వాపు కారణంగా విరాట్ కోహ్లీ ఆడలేదు. కానీ మోకాలి పట్టీ కట్టుకుని మరీ.. డగౌట్ లో నుంచి తన టీమ్ ను ఉత్సాహపరచడంతో పాటు తన చర్యలతో క్రికెట్ అభిమానులను తెగ అలరించాడు. ఇదే సమయంలో మ్యాచ్ విజయం తర్వాత మైదానం అంతా ఉత్సాహంతో తిరుగుతూ ఎంతో సరదాగా కనిపించాడు విరాట్. ఈ క్రమంలోనే అతడు ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ పీటర్సన్ తో కలిసి కూడా కాసేపు సరదాగా ముచ్చటిస్తూ ఫన్నీ అట్మాస్ఫియర్ క్రియేట్ చేశాడు. పీటర్సన్ ను కాసేపు ఆటపట్టిస్తూ నవ్వులు పూయించాడు. మొత్తంగా వీరిద్దరూ ఏమి మాట్లాడుకున్నారో స్పష్టంగా తెలీదు కానీ.. కాసేపు సరదగా సరదగా తమ పరస్పర చర్యలతో తెగ నవ్వుకున్నారు.వీడియోలో విరాట్ తన మోకాలి వాపు గురించి వివరిస్తూనే.. పీటర్సన్ ను ఆట పట్టించాడు. పీటర్సన్ పైవు వేలు చూపించి, అతడిని గుండెలపై సరదాగా కొడుతూ, తన చేతిని తిప్పబోయాడు. విరాట్ చర్యలకు పీటర్సన్ కూడా తెగ నవ్వుతూ బదులిచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో క్రికెట్ అభిమానులను తెగ ఆకర్షిస్తోంది. ఇది చూసిన ఫ్యాన్స్.. కోహ్లీ-పీటర్సన్ బాండింగ్ కు ఫిదా అయిపోయి దానిని తెగ షేర్ చేస్తూ కామెంట్లు చేస్తున్నారు.

## కోహ్లీ ఫిట్‌గా ఉంటే నేను ఆడేవాడిని కాదు: శ్రేయస్ అయ్యర్

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఫిట్‌గా ఉంటే తనకు తుది జట్టులో చోటు దక్కేది కాదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. కోహ్లీ స్థానంలో ఆడే అవకాశాలు ఉన్నాయని కెప్టెన్ రోహిత్ శర్మ లేట్ నైట్ చెప్పాడని, దాంతో అప్పటి వరకు సినిమా చూస్తున్న తాను వెంటనే పడుకున్నానని తెలిపాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో గురువారం నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో డేంజరస్ ఫిల్ సాల్ట్‌ను రనౌట్ చేసిన అయ్యర్.. బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 19 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును దూకుడైన బ్యాటింగ్‌తో ఆదుకున్నాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 94 పరుగులు జోడించాడు.ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. 'అదో ఫన్నీ స్టోరీ. గత రాత్రి నేను ఓ సినిమా చూశాను. ఆ మూవీ కోసం ఆలస్యంగా నిద్రపోవాలనుకున్నా. కానీ నాకు కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి ఫోన్ వచ్చింది. 'నువ్వు రేపు ఆడే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మోకాలికి వాపు వచ్చింది. రెడీ ఉండు'అని చెప్పాడు. వెంటనే నేను సినిమా ఆపేసి పడుకున్నాను.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.దేశవాళీ క్రికెట్‌తో తన ఫిట్‌నెస్, బ్యాటింగ్ మెరుగైందని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.'ఇంగ్లండ్ బౌలర్లు నాకు ఎక్కువగా షార్ట్ పిచ్ డెలివరీలు వేసారు. నేను వారి పేస్‌ను ఉపయోగించి షాట్స్ ఆడాలనుకున్నాను. వీలైనంత వరకు బంతిని గాల్లోకి పంచించాలనుకున్నాను. ఎందుకంటే పవర్ ప్లేలో ఫీల్డ్ మొత్తం సర్కిల్ లోపలే ఉంది. దాంతోనే దూకుడుగా ఆడాను. దేశవాళీ క్రికెట్ ఆడటం నాకు కలిసొచ్చింది.నా ఇన్నింగ్స్ అప్రోచ్ ఎలా ఉండాలనే విషయంపై ఓ అవగాహన వచ్చింది. నా ఆలోచన విధానం మెరుగైంది. నైపుణ్యాలు కూడా మెరుగయ్యాయి. ఎప్పటికప్పుడు మనల్ని మనం అప్ గ్రేడ్ చేసుకుంటూ ఉండాలి. దేశవాళీ క్రికెట్ ఆడటం వల్ల నా ఆట తీరుతో పాటు ఫిట్‌నెస్ కూడా ఎంతో మెరుగైంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. శుభ్‌మన్ గిల్(96 బంతుల్లో 14 ఫోర్లతో 87 ), అక్షర్ పటేల్(47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52 ) శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సలతో 59) హాఫ్ సెంచరీలతో రాణించారు.

## 38 ఏళ్ల వయసులో.. మొన్న డబుల్ సెంచరీ.. ఇప్పుడు 3 వేల పరుగులు..



ఆస్ట్రేలియా సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ లో అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసుపైబడిన క్రికెటర్లలో అత్యధిక పరుగులు సాధించిన తొలి ఆసీస్ బ్యాటర్ గా రికార్డుకెక్కాడు. అంటే టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసు దాటిన తర్వాత 3000 పరుగుల మార్క్ ను టచ్ చేసిన తొలి ఆసీస్ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో 35 లేదా అంతకుమించిన వయసులో ఏ క్రికెటర్ కూడా 3 వేల పరుగుల మార్క్ ను టచ్ చేయలేదు.

35 లేదా అంతకన్నా ఎక్కువ వయసులో ఆస్ట్రేలియా తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో ఎవరెవరు ఉన్నారంటే..

ఉస్మాన్ ఖవాజా - 3016 పరుగులు
స్టీవ్ వా - 2554 పరుగులు
అలెన్ బోర్డర్ - 2473 పరుగులు
మైక్ హస్సీ - 2323 పరుగులు
క్రిస్ రోజర్స్ - 1996 పరుగులు
డాన్ బ్రాడ్‌మన్ - 1903 పరుగులు

రీసెంట్ గా ముగిసిన తొలి టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీతో (232) మెరిశాడు. తద్వారా ఆసీస్ తరపున డాన్ బ్రాడ్‌మన్ తర్వాత అత్యంత లేటు వయసులో డబుల్ సెంచరీ చేసిన క్రికెటర్ గా నిలిచాడు. ఖ్వాజా 38 ఏళ్ల 43 రోజుల వయసులో.. తన కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీని బాదాడు. ఈ మ్యాచ్ లో శ్రీలంకపై ఆస్ట్రేలియా భారీ విజయాన్ని అందుకుంది.

తొలి నాన్ ఆసియన్ బౌలర్ గాప్రస్తుతం లంకతో జరుగుతోన్న రెండో మ్యాచ్ లో ఉస్మాన్ ఖ్వాజాతో పాటు నాథన్ లియోన్ కూడా ఓ రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఆసియా ఖండంలో.. టెస్టుల్లో 150కి పైగా వికెట్లు పడగొట్టిన తొలి నాన్ - ఆసియన్ బౌలర్‌గా నిలిచాడు.

ఆసియాలో టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన నాన్-ఆసియన్ బౌలర్లు వీరే

నాథన్ లియోన్- 30 టెస్టుల్లో 150 వికెట్లు
షేన్ వార్న్- 25 టెస్టుల్లో 127 వికెట్లు
డేనియల్ వెటోరి- 21 టెస్టుల్లో 98 వికెట్లు
జేమ్స్ ఆండర్సన్- 32 టెస్టుల్లో 92 వికెట్లు

## 'జైర్సీపై సింహం బొమ్మేసి.. మైదానంలో మియావ్, మియావ్ అంటారే'

టెస్ట్‌లు, వన్డేలు, టీ20లు.. ఫార్మాట్ ఏదైనా ధనాధన్ బాదుడే అన్నట్టుగా ఉంటే ఇంగ్లాండ్ ప్లేయర్లు.. నిలకడగా రాణించలేక తేలిపోతున్నారు. ఈ బజ్‌బాల్ వీరులు ఓ సారి మెరుపులు మెరిపిస్తే.. మరోసారి తోక ముడిచేస్తున్నారు. తాజాగా జరిగిన తొలి వన్డేలోనూ ఇదే ప్రదర్శన చేశారు. మ్యాచ్ ఆరంభంలో ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ మంచి ఇన్నింగ్సే ప్రారంభించినప్పటికీ ఆ తర్వాత జోరును కొనసాగించలేక ఓటమిని అందుకున్నారు. దీంతో ఇంగ్లాండ్ ఆటతీరుపై మరోసారి విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలోనే తాజా మ్యాచ్ లో వారి ఆటతీరుపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. అలానే



వారి జెర్సీలపై ముద్రించి ఉన్న మూడు సింహాల బొమ్మలను కూడా ఉద్దేశించి సెటైర్లు వేశాడు. ఇంగ్లాండ్ క్రికెటర్లు జెర్సీలపై సింహాలను ముద్రించుకుని.. మైదానంలో పిల్లిలా మియావ్ మియావ్ అంటున్నారని అన్నాడు."టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. అయినా పరుగులు చేయలేకపోయారు. అఫ్ కోర్స్ జోస్ బట్లర్ పరుగులు చేశాడనుకోండి. జాకోబ్ బెథల్ పరుగులు చేయడం ఆర్సీబీకి మంచి విషయం. కానీ హ్యారీ బ్రూక్ ఇంకా బంతితో సమాధనం చెప్పలేదు. హర్షిత్ రాణా ఒక ఓవర్ లో 26 పరుగులు సమర్పించుకున్నప్పటికీ, ఆ తర్వాత మళ్లీ కమ్ బ్యాక్ ఇచ్చి మంచిగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ సరిగ్గా లేదు. బౌలింగ్ కూడా అంతంమాత్రమే. టీమ్ ఆర్డినరీగా ఉంది. వాళ్ల జెర్సీపై మూడు సింహాలు ఉన్నాయి కానీ వాళ్లేమో మైదానంలో మియావ్ మియావ్ అంటున్నారు." అని వెల్లడించాడు.త మూడు పర్యటనలలో అన్నీ ఫార్మట్లలో భారత్ పై ఇంగ్లాండ్ బ్యాటింగ్ బాగా ఇబ్బందిని ఎదుర్కొందని ఆకాశ్ చోప్రా అన్నాడు. "వాళ్ల పరిస్థితి ఎలా ఉందో నేను ఇప్పుడు చెబితే మీరు ఆశ్చర్యపోతారు. గత మూడు పర్యటనలలో టెస్ట్, వన్డే, టీ20 అన్నీ ఫార్మాట్లలో కలిపి 25 ఇన్నింగ్స్ లో 19 సార్లు బోల్తా పడ్డారు. వాళ్లు ఎటువంటి టర్నింగ్ పిచ్ లపై సరిగ్గా ఆడట్లేదు. " అని చెప్పుకొచ్చాడు.

## జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్ల జోరు.. ఆంధ్రజట్టుకు పసిడి పతకం

ఉత్తరాఖండ్ వేదికగా ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తున్నారు. తమ అద్భుత ప్రదర్శనలతో పతకాలను ఖాతాలో వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్రీడల్లో ఆంధ్ర, తెలంగాణ, ఖాతాల్లో మరిన్ని పతకాలు వచ్చి చేరాయి.ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుంది.ఈ తుది పోరులో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయి ద్వయం.. 25-23, 21-19 తేడాతో తమిళనాడు జోడీపై విజయాన్ని అందుకుంది. తద్వారా పసిడి పతకాన్ని ముద్దాడింది. ఇక బాక్సింగ్ 91 ప్లస్ కిలోల విభాగంలో తెలంగాణకు చెందిన బాక్సర్ అబ్దుల్ జావేద్ కాంస్యం పతకాన్ని గెలుచుకున్నాడు.ఈ జాతీయ క్రీడల్లో ఆర్చరీ విభాగంలో సీనియర్ దీపిక కుమారి, 18 ఏళ్ల జుయెల్ సర్కార్ విజయం సాధించారు. మహిళల రికర్వ్ సింగిల్స్ ఫైనల్ లో దీపిక 6-4 తేడాతో అంకిత (బిహార్)పై పోరాడి గెలిచింది. అయితే పురుషుల రికర్వ్ సింగిల్స్‌లో స్టార్ ఆర్చర్ తరుణ్ దీప్ రాయ్‌కు మాత్రం నిరాశే ఎదురైంది. సెమీ ఫైనల్లో తరుణ్ 2-6 తేడాతో 18 ఏళ్ల జుయెల్‌పై పరాజయం పొందాడు. అయినప్పటికీ అతడు బ్రాంజ్ మెడల్ ను సంపాదించుకున్నాడు. కంచు పోరులో ఇంద్ర చంద్‌ను తరుణ్ దీప్ 6-4 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. ఇక రికర్వ్ టీమ్ విభాగంలో ఝూర్ఖండ్ జట్టు విజేతగా నిలిచింది. దీపిక, అంకిత భాకత్, కోమలిక, తమన్నాతో కూడిన మహిళల జట్టు 0-6 తేడాతో మహారాష్ట్ర జట్టును ఓడించింది.

# కమిలిన చర్మం కాంతివంతం



వేసవిలో ఎక్కువగా చర్మం కమిలిపోతుంటుంది. చాలామంది స్త్రీలు ముఖంపై చర్మం కమిలిపోయిందే అని బ్లీచింగ్ చేయించడం, లేదంటే వెంటనే ఇతర కాస్మొటిక్ ట్రీట్‌మెంట్స్‌ని వెతుక్కోవటం చేస్తుంటారు. వీటి వల్ల వెంటనే చర్మంలో మెరుగుదనం వచ్చినట్లు కనిపిస్తుంది. అయితే దీర్ఘకాలికంగా ఉండదు. అందుకే కాస్త సహనంతో ఎండ తాకిడికి గురైన చర్మాన్ని నేచురల్ హౌమ్‌రెమెడీస్‌తో నయం చేయవచ్చు. చర్మకాంతికి అలొవెరా అలొవెరా చర్మకాంతికి అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఎండకు వాడిపోయిన చర్మానికి చక్కటి గ్లో తెస్తుంది. డైరెక్ట్‌గా అలొవెరా రసాన్ని మాయిశ్చరైజ్ చేస్తే ముఖంలో వెలుగు రావటంతో పాటు సున్నితత్వం వస్తుంది. అందానికి నిమ్మ ముఖ వర్ఛస్సు పెంచడంలో నిమ్మరసం అద్భుతంగా ఉపయోగపడుతుంది. ముఖంతో పాటు, సమస్య ఉన్న మిగిలిన ప్రాంతాల్లో నిమ్మకాయని సగానికి కట్ చేసి డైరెక్ట్‌గా చర్మంపై అప్లై చేసుకోవచ్చు. నిమ్మరసానికి కాస్త తేనె కలిపి పట్టించుకోవచ్చు. డ్రై అయిన తర్వాత నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేస్తుంటే స్కిన్ మెరిసిపోతుంది. చర్మ సౌందర్యానికి టమాట విరివిగా కూరల్లో వాడుకునే టమోటా చక్కటి బ్యూటీ ప్రోడక్ట్. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. సన్‌టాన్‌ని తొలగించటంలో టమోటా ముఖ్యపాత్ర పోషిస్తుంది. టమోటాని బాగా గుజ్జు చేసి దానికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, ఓట్స్ పిండి కలిపి మిక్స్ చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పది నిమిషాల తర్వాత నీళ్లతో వాష్ చేసుకోవాలి. ముఖంలో కాంతి వస్తుంది. దోసతో సొగసు శరీరానికి దోసకాయ చల్లదనాన్ని ఇస్తుంది. అందుకే దోసకాయ అంటే అందరికీ ఇష్టం. ఇక ఇందులో ఉండే విటమిన్‘సి’ చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. దోస ఫేస్ ప్యాక్ చేయటం చాలా సులువు. ముందు దోసకాయని జ్యూస్‌లాగా చేసుకుని ఒక బౌల్‌లో తీసుకోవాలి. దీనికి తగినంత పరిమాణంలో నిమ్మరసం, రోజ్‌వాటర్ కలిపి మిక్స్ చేయాలి. ఈ ఫేస్‌ప్యాక్‌ని ముఖంతో పాటు కమలిన చేతులకి అప్లై చేసుకోవాలి. అరగంట ఆగాక కడిగేసుకోవాలి. ఇలా ఓ నాలుగుసార్లు దోసకాయ ఫేస్‌ప్యాక్‌ని వాడితే మునుపటిలా స్కిన్‌లో గ్లో వస్తుంది. ఆందం పెంచే ఆలూ సూర్యకిరణాలకు దెబ్బతిన్న చర్మాన్ని మెరుగుపర్చడానికి ఆలూ పర్ఫెక్ట్. ఇందులో ఉండే ‘సి’ విటమిన్ మంచి బ్లీచింగ్ ఏజెంట్‌లాగా ఉపయోగపడుతుంది. తొలుత ఆలుగడ్డపై ఉండే తోలు ఒలిచిన తర్వాత మెత్తగా చూర్ణం చేయాలి. దీనికి తగినంత నిమ్మరసం కలిపి కమిలిన ప్రాంతంలో అప్లై చేసి అరగంట తర్వాత చన్నీళ్లతో శుభ్రపరచుకోవాలి. చక్కటి ఫలితం ఉంటుంది.

# చెమట పొక్కులా?



వేసవిలో చెమట పొక్కుల బెడద ఎక్కువగా ఉంటుంది. దీంతో చిరాగ్గా అనిపిస్తుంటుంది. వాటి నుంచి బయటపడి చర్మాన్ని సంరక్షించుకోవాలంటే ఇలా చేసి చూడండి. టీట్రీ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. చెమట పొక్కులు విపరీతంగా వేధించినప్పుడు టీట్రీ ఆయిల్‌ని నీళ్లలో కలిపి అందులో దూదిని ముంచాలి. ఆ దూదిని కాసేపయ్యాక తీసుకుని చెమటపొక్కుల మీద తుడవాలి. చేతులతో నూనె రాయడం వల్ల ఇన్‌ఫెక్షన్ ఎక్కువ అవుతుంది. అలాకాకుండా దూదితో రాస్తే సమస్య త్వరగా తగ్గుతుంది. చెమట పొక్కులు వచ్చిన ప్రాంతంలో కలబంద గుజ్జును రాయాలి. దీనిలో యాస్ట్రింజెంట్ గుణాలు అధికం. చెమట పొక్కుల్నే కాదు.. కొన్నిరకాల ఇన్‌ఫెక్షన్లను ఆ గుణాలు దూరం చేస్తాయి. శరీరంలో వేడిని బయటకు పంపి చల్లదనాన్నిస్తుంది కలబంద. ఈ గుజ్జుకు పసుపు కలిపినా మరింత ప్రయోజనం ఉంటుంది.

ఈ సమస్యకు కోల్డ్ కంప్రెసర్ చికిత్స బాగా ఉపయోగపడుతుంది. నీటిని ట్రేలో నింపి డీప్‌ఫ్రిజ్‌లో ఉంచాలి. తరవాత తయారైన ఐసుముక్కల్ని మెత్తని వస్త్రంలోకి తీసుకుని.. చెమట పొక్కుల మీద నెమ్మదిగా నొక్కినట్లు చేయాలి. మూడు నాలుగు గంటలకోసారి ఇలా చేయడం వల్ల పొక్కులు త్వరగా తగ్గిపోతాయి. వాటివల్ల వచ్చే నొప్పి, మంటా కూడా అదుపులో ఉంటాయి.కొన్నిసార్లు పొక్కుల వల్ల మంట కూడా ఉంటుంది. ఇలాంటప్పుడు వెనిగర్ చక్కటి పరిష్కారం అందిస్తుంది. వ్హైట్ వెనిగర్‌లో టిష్యూ కాగితాన్ని ముంచి చెమట పొక్కుల మీద పరవాలి. కాగితం నుంచి వెనిగర్‌ను చర్మం గ్రహించాక తీసేయాలి. ఇలా చేయడం వల్ల ఆ సమస్యలు తగ్గడమే కాదు.. ఎంతో హాయిగానూ అనిపిస్తుంది.కొన్నిసార్లు చెమట పొక్కులు నొప్పిగా అనిపి స్తాయి. అలాంటప్పుడు లావెండర్ నూనెలో ముంచిన దూదితో ఆ ప్రాంతంలో మర్దన చేస్తున్నట్లు రాయాలి. కాసేపయ్యాక చల్లటి నీళ్లతో కడిగేస్తే ఉపశమనం కలుగుతుంది. నొప్పి ఉండదు. కొందరికి బ్లాక్ టీ తాగే అలవాటు ఉంటుంది. అలాంటి వారు ఈ టీని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి తీసి.. సమస్య ఉన్నచోట రాస్తే.. చెమట పొక్కుల బెడద తగ్గుతుంది. చర్మం మీద అందుకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్లు ఉన్నా వెంటనే నశిస్తాయి.

# పాలు..బహు మేలు!



భూమ్మీద పుట్టిన దాదాపు ప్రతి జీవరాశికి.. పాలే ప్రధాన.. ప్రథమ ఆహారం!మనిషి మాత్రమే.. అమ్మ పాలతో శరీర పటుత్వాన్ని సంపాదించి.. ఆ తర్వాత ఇతర జీవరాశుల పాల మీద ఆధారపడుతాడు..సంపూర్ణ పౌష్టికాహారంగా పేర్కొనే పాలను.. మనిషి విస్మరిస్తున్నాడని గణాంకాలు చెబుతున్నాయి.. అందుకే మళ్లీ పాల విశిష్ఠతను గుర్తు చేయడానికి.. ఎన్నో సంస్థలు పూనుకుంటున్నాయి.. జూన్ 1న ప్రపంచ పాల దినోత్సవంగా జరుపుతున్నాయి.. అందుకే ఏ పాలల్లో ఎంత ఆవశ్యకత ఉందో..ఏ పాలు మంచివో తెలిపే కథనం ఈ జంటకమ్మ. పాలు.. పాల ఉత్పత్తుల ద్వారా ఎంతో న్యూట్రీషనల్ వాల్యూస్‌ని మనం పొందుతున్నాం. అంతేకాదు.. పాల ఉత్పత్తి అనేది మిలియన్ డాలర్ల ఇండస్ట్రీగా కూడా చెప్పుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే.. భారతదేశం పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత ఉండాలనుకుంటున్నారు జనాలు. కనీసం ఆ రోజునైనా ఆ రోజు విశిష్టత ఉందని వాటి మీద గౌరవం పెంచుకుంటున్నారు. అందుకే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ 2001లో ప్రపంచ పాల దినోత్సవాన్ని ప్రారంభించింది. గ్లోబల్ ఫుడ్‌గా పాలను చెప్పొచ్చు.. కాబట్టే దానికంటూ ఓ ప్రత్యేకమైన రోజు ఉండాలని జూన్ 1న ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా జరిపేలా చూస్తున్నాయి చాలా సంస్థలు. 2016 నుంచి ఎక్కువ సంఖ్యలో సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. ఆ సంవత్సరం 40 దేశాలు ఈ సెలబ్రేషన్స్‌ని జరిపితే, 2017లో 80 దేశాలు, 2018లో 72 దేశాలు పాల దినోత్సవాన్ని ఘనంగా జరిపాయి. ఆ సమయంలో ఎన్నో ఈవెంట్స్‌తో పాటు పాల వల్ల జరిగే మంచి, చెడుల గురించి చర్చించారు. ఇక సోషల్ మీడియాలో రేజ్ ఏ గ్లాస్ హ్యాష్ ట్యాగ్‌తో దీనికి సంబంధించిన క్యాంపెయిన్ కూడా చేస్తున్నారు. యవ్వనానికి వచ్చేసరికి ఎముకల దృఢత్వం వచ్చేస్తుంది. అప్పుడు పాల అవసరం లేదనుకుంటారు. కానీ క్యాల్షియం, విటమిన్ డీ, ఇతర మినరల్స్ అవసరం ఎంతైనా ఉంటుంది. ఇవి ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి కాబట్టి పాలు తాగాలి. మీ ఎముకలలో, పళ్లలో 99శాతం శరీర కాల్షియం ఉంటుంది. ఈ కాల్షియం ఎముకలకు సాంద్రత, బలాన్ని ఇస్తుంది. సుమారు పావు లీటరు పాలల్లో 300మి.గ్రా. కాల్షియం దాగి ఉంటుంది. ఆడవాళ్లకు రోజుకు సుమారు వెయ్యి మి.గ్రా. కాల్షియం అవసరం. కాకపోతే వయసును బట్టి కూడా ఇది మారుతుంది. 19 నుంచి 50 సంవత్సరాలున్న వారికి 1200 మి.గ్రా అవసరమవుతుంది. అదే మగవాళ్లకు ఇదే వయసు ఉన్నవాళ్లకు వెయ్యి మి.గ్రా. కాల్షియం అవసరం. అంటే.. కనీసం అందరూ మూడు నుంచి నాలుగు గ్లాసుల పాలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఆవు పాలు, గేదె పాలు చూడడానికి రెండూ ఒకేలా ఉంటాయి. కాకపోతే ఆవు పాలు చాలా లైట్‌గా ఉంటాయి. గేదె పాలు చాలా స్ట్రాంగ్‌గా ఉంటాయి. ఆవు పాలల్లో ఫ్యాట్ తక్కువ ఉంటే, గేదె పాలల్లో ఎక్కువ ఉంటుంది. ఆవు పాలు త్వరగా జీర్ణమవుతాయి. అందుకే వాటిని పిల్లలకు పట్టిస్తుంటారు. ఈ పాలల్లో 90 శాతం నీరే ఉంటుంది కాబట్టి దీంతో లభించే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. ఆవు పాలలో కాల్షియం, పాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలూ తక్కువే. ఇక గేదె పాల విషయానికొస్తే.. దీంట్లో ప్రోటీన్లు ఎక్కువ. ఇతర మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి కాబట్టి అధిక బరువు ఉన్న వారు గేదె పాల జోలికి వెళ్లొద్దు. వాళ్లు ఆవు పాలను తాగడం బెటర్. సన్నగా ఉన్నవారు గేదె పాలు తాగవచ్చు. వ్యాయామం చేసే వాళ్లు కూడా గేదె పాలు తాగడం మంచిది. చిన్న పిల్లలు పాలు తాగితే మంచిదంటారు. నిజంగా కూడా మంచిదే. మరి పెద్ద పిల్లలు, పెద్ద వాళ్లు, ఆడవాళ్లను కూడా గ్లాసులకు గ్లాసు పాలు తాగుమని సలహాలు ఇచ్చేస్తుంటారు. కానీ మగవాళ్లను పాలు తాగమని పెద్దగా అడగరు. ఎందుకంటే ఇప్పుడు చెప్పే విషయం ముందుగానే అందరికీ తెలిసిపోయినట్టుంది. మగవాళ్లు ఎక్కువగా పాలు తీసుకుంటే ప్రొస్టేట్ క్యాన్సర్‌తో బాధపడాల్సిందేనని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వాళ్లు ప్రకటించేశారు. మామూలుగా కంటే కూడా 32 శాతం ఈ పాల వల్ల ప్రొస్టేట్ క్యాన్సర్ సంభవించే ప్రమాదం ఉందని చెబుతున్నారు డాక్టర్లు. ఒకవేళ అంతగా కాల్షియం అవసరం ఉంటే.. ఎంత మోతాదుకు మించకూడదో మీ ప్రత్యేక డాక్టర్ల సలహా తీసుకొని మరీ పాలు తాగాలంటున్నారు. కాబట్టి పాలు తాగే ముందు జర భద్రం. కొంతమందికి పాలు తాగితే ఎలర్జీ వస్తుంది. అలాంటి వాళ్లు కూడా పాలకు బదులు.. విటమిన్ డి లభించే ఇతర పదార్థాలను తీసుకోవడం మంచిది. గార్దభం పాలను చిన్నప్పుడు పోస్తుంటారు ఇప్పటికీ చాలా చోట్ల. దీనివల్ల ఎన్నో జబ్బులు నయమవుతాయని నమ్ముతారు. గాడిద పాల విశిష్టత గురించి మన కంటే చైనా వాడికి ఎక్కువ తెలుసు. గాడిదల కోసం పాకిస్తాన్ దగ్గర చేజాజిన రోజులు కూడా ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో! ఆస్తమా, దగ్గు, ఆయాసంలాంటి రోగాలకు ఈ పాలు మంచి ఔషధంలా పనిచేస్తాయి. తల్లిపాలు పడని పసికూనలకి కూడా ఈ పాలు బాగా పట్టించొచ్చని అంటుంటారు. సైంటిఫిక్‌గా కూడా ఈ పాలు ఎంతో మేలు అంటున్నారు. గాడిద పాలు చిక్కగా ఉన్నా.. ఇందులో 85శాతం నీళ్లు, ఐదున్నర శాతం కొవ్వులు ఉంటాయి. ఐరోపాల్లాంటి దేశాల్లో ఈ గాడిదను మన గంగిగోవులా పూజిస్తారు. మనదేశంలో గాడిద పాలకు గిరాకీ ఎక్కువ. అందుకే చిన్న జండూబామ్ సీసా పాలను 50 రూపాలయకు కొనుగోలు చేస్తున్నారంటే దీని డిమాండు అర్థం చేసుకోవచ్చు. మేక పాలల్లో ఎన్నో ఔషధ గుణాలున్నాయనేది మరచిపోవద్దు. ఈ రెండు పాల కన్నా మేక పాలు మరింత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని వైద్యులు కూడా నిర్ధారించారు. ఈ పాలు త్వరగా జీర్ణమవుతాయి. దీంట్లో కొవ్వు శాతం కూడా చాలా తక్కువ ఉంటుంది. ఆవు పాల కంటే కూడా ఇందులో కాసిన్ అనే మిల్క్ ప్రోటీన్ తక్కువ ఉంటుంది. అందువల్ల ఈ పాలతో ఎలర్జీలు వచ్చే ప్రమాదం అయితే ఉండదు. మేక పాలల్లో విటమిన్ ఎ, విటమిన్ బి2, రిబోఫ్లెవిన్ పుష్కలంగా ఉంటాయి.

## అరకు అందాల వెనుక.. చేదు నిజాలు!

ఒక ప్రాంతం మీదనో, ఒక అంశం మీదనో మన అభిప్రాయాలు ఎల్లప్పుడూ ఒకేలా ఉండవు. ఆ అంశానికి సంబంధించిన భిన్న కోణాలు పరిచయం అయినప్పుడు మన అవగాహనలో కూడా మార్పొస్తుంది. మన చూసే ప్రకృతి అందాలు కూడా అంతే! ఒక కోణంలో చూస్తే- అందా ఆహ్లాదంగానే కనిపిస్తుంది. మరి ఆ అందం, ఆహ్లాదం అక్కడ నివసించే ప్రజల జీవితాల్లో ఉందా? అన్న కోణంలో చూస్తే- మరొక అభిప్రాయం కలుగుతుంది. మన రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతం గురించి, అక్కడి జనం జీవితాల గురించి ఓ ఔత్సాహిక పర్యాటకుడి దృష్టి కోణం మరొక పార్శ్వం ఈ కథనం... అరకు దగ్గరలోని గిరిజన గ్రామంలో ఉన్న మిత్రుడిని కలిసి, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లేందుకు టూర్ ప్లాన్ చేసుకుందామనుకున్నా. అందులో భాగంగానే అరకు బస్సు దిగి, నేను వెళ్లాల్సిన గ్రామం కోసం ఇంకో బస్సు ఎక్కాను. కానీ, దిగాల్సిన చోట కాకుండా వేరేచోట దిగిపోయాను. అక్కడ నెట్వర్క్ లేకపోవడంతో నా మిత్రుడినే కాదు, ఎవ్వరినీ కాంటాక్ట్ చెయ్యలేకపోయాను. వేరే బస్సు కోసం దిగినచోట గంటన్నర ఎదురు చూశాను. గంటన్నర కాస్త నాలుగు గంటలు అయ్యింది. ఏ బస్సూ రాలేదు. అదే సమయంలో ఓ పెద్దాయన దగ్గరగా వచ్చి, ‘ఏం బాబూ చాలా సేవటి నుంచి చూస్తున్నాను, ఇక్కడే ఉన్నావు?’ అని అడిగాడు. జరిగిన విషయం చెప్పాను. ‘ఈ రోజుకి ఇక బస్సు రాదు, నువ్వు దిగిందే ఆఖరి బస్సు. ఇప్పుడు ఎక్కడికీ వెళ్ళలేవులేగాని, ఈ రాత్రికి మా ఊరు రా..!’ అన్నాడు. చేసేది లేక, సరే అని చెప్పి ఆయన వెనకే నడిచాను. కాలిబాటలో మూడు కిలోమీటర్లు వెళు ంటాం. ఇంకా ఊరు రాలేదు. రోడ్డు కూడా కనబడలేదు. మొత్తం రాళ్ళ బాటే! ‘ఇంకా ఎంత దూరం?’ అని అడిగాను. ఇంకో ఆరు కిలోమీటర్లు వెళితే ఊరు వస్తుందని చెప్పాడు. ఆ మాట విని నాకు ఎక్కడ లేని నీరసం వచ్చేసింది. సిటీలో మోటార్ సైకిల్ పైన తిరగే నాకు ఒకేసారి ఇంతదూరం నడవడం అంటే ప్రాణం పోయినంత పనే మరి. ఇంకో మార్గం లేదు. నడుస్తూనే పెద్దాయనతో మాటలు కలిపాను. ‘ఊరు వెళ్ళడానికి ఇంకో మార్గం కానీ, ఆటోగానీ లేవా?’ అని అడిగాను. అందుకు ఆయన నవ్వుకుంటూ ‘కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఈ గ్రామాలు జాతీయ జనాభా లెక్కల్లో కూడా లేవు. ఇక రోడ్లు, బస్సులు ఎలా ఉంటాయి?’ అన్నాడు. ‘ఎవరికైనా అనారోగ్యం వచ్చినా, పాములు వంటి విషపు జీవులు కుట్టినా ఏం చేస్తారు?’ అని అడిగాను. ‘ఆస్పత్రికి చేరుకోవాలంటే కనీసం పది కిలోమీటర్ల నడిచి, కిందికివెళితే, అక్కడ ఏదైనా వాహనం దొరుకుతుంది.

# గాఢనిద్రకు ఘనాహారం



పిల్లలు అసలు నిద్రేపోవడం లేదనీ, తెల్లవార్లూ అదేపనిగా ఏడుస్తున్నారని చాలా మంది తలిదండ్రులు చెబుతుంటారు. అయినా, కారణం చెప్పి ఏడ్చే పెద్ద పిల్లలు వేరు. కానీ ఏ కారణం చెప్పకుండా ఎడతెరిపి లేకుండా ఏడ్చే పసిపిల్లలు నిజంగా చిరాకు పెట్టేస్తారు. కారణం తెలిస్తే ఏదో ఒకటి చేయవచ్చు, ఆ కారణమే తెలియకపోతే ఎవరైనా ఏం చేయగలరు? అయితే, బ్రిటన్ పరిశోధకులు ఈ సమస్యను అధిగమించడానికి అవసరమైన చిట్కా ఒకటి చెబుతున్నారు. పసిపిల్లల మీద జరిపిన ఒక అధ్యయనంలో ఏ పిల్లలకైతే, మూడు మాసాల వయసు నుంచే తల్లిపాలతో పాటు ఘనాహారం కూడా ఇస్తున్నారో, ఆ పిల్లలు హాయిగా నిద్రిస్తున్నారనీ. 6 మాసాల వయసు వచ్చేదాకా ఏ పిల్లలు కేవలం తల్లిపాల మీదే ఆధారపడుతున్నారో, వారు, తరుచూ మేలుకుంటూ ఏడుపు లంఘిస్తున్నారనీ వెల్లడయ్యింది. బ్రిటన్‌లో ప్రచురితమయ్యే .జర్నల్ ‘జామా పీడియాట్రిక్స్’ ఇటీవలి సంచికలో ఈ వివరాలు ప్రచురితమయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా పిల్లలకు 6 మాసాల దాకా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచిస్తోంది, అయితే, చాలా మంది తల్లులు తమ పిల్లలకు 5 మాసాల కన్నా ముందే ఘనాహారం పెడుతున్నారు. ఇలా చేయడం వల్ల రాత్రివేళ తరుచూ మేల్కోవడం బాగా తగ్గి, హాయిగా నిద్రపోతున్నారని చెబుతున్నారు. ఇంతకీ ఘనాహారం ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటీ అంటే, కేవలం తల్లిపాలకే పరిమితమైన పిల్లలకు వాళ్ల శరీరానికి అవసరమైన పోషకాలన్నీ వాటి ద్వారా లభించడం లేదనీ, ఆ కారణంగా వచ్చే అశక్తత, అసహనం వాళ్లు పూర్తి స్థాయి నిద్ర రాకపోవడానికి కారణమవుతున్నాయని వారు అందులో పేర్కొంటున్నారు. పైగా ఘనాహారం వల్ల కడుపు నిండుగా ఉండడం వల్ల వాళ్లకు కంటి నిండా నిద్ర పడుతోందని కూడా వాళ్లు చెబుతున్నారు. అందువల్ల తల్లిపాలతో పాటు పిల్లలకు కాసింత ఘనాహారం కూడా పెడితే సరి!

# అందరూ మహిళలే..

అమెరికా అంతరిక్ష పరిశోధనలకు కేంద్రం నాసా. చరిత్రలో ఎన్నడూ లేని అద్భుతాలను ఆవిష్కరిస్తున్నది. ప్రయోగాల్లోనే కాదు మహిళలకు అవకాశాల్లో, లింగసమానత్వంలో అద్భుతాలకు నాంది పలుకుతున్నది. నాసా ప్రత్యేక మిషన్ ద్వారా మహిళలు అంతరిక్షంలో, నాసా ప్రయోగ కేంద్రంలో తమదైన ముద్ర వేస్తున్నారు. రోదసిలోకి ఒంటరిగా వెళ్లడం, స్పేస్‌వాక్ చేయడం, అక్కడ ప్రయోగాలు చేయడం ఇదంతా ఒంటరిగానే జరుగుతుంది. అయితే ఇంతకు ముందు మహిళలు స్పేస్ వాక్ చేశారు కానీ పురుష వ్యోమగాముల బృందంలో ఉన్నారు. కానీ ఇటీవలే ప్రత్యేక శిక్షణ తర్వాత కేవలం మహిళా బృందాన్నే అంతరిక్షంలోకి పంపింది. వాటి పర్యవేక్షణ కూడా మహిళలకే అప్పగించింది. అట్లాగే నాసాలోని నాలుగు కీలక విభాగాల్లో మూడింటికి మహిళలనే బాస్‌లుగా నియమించింది. వారిలో నికోలా ఫాక్స్-హెలియోఫిజిక్స్ విభాగ డైరెక్టర్‌గా, సాంద్రా కౌఫ్పెన్-నాసా ఎర్త్ సైన్స్ విభాగ డైరెక్టర్‌గా, లోరీ గ్లేజ్-ప్లానేటరీ సైన్స్ డివిజన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నికోలా ఫాక్స్ ఇంగ్లాండ్‌లోని హట్చిన్ అనే చిన్న పట్టణంలో జన్మించారు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో బీఎస్ ఫిజిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశారు. సర్రెయ్ యూనివర్సిటీ టెలిమాటిక్స్ అండ్ శాటిలైట్ టెక్నాలజీలో ఎంఎస్ చేశారు. మళ్లీ ఎంపీరియల్ కాలేజీలో నుంచి స్పేస్ అండ్ అట్మాస్ఫియర్ ఫిజిక్స్‌లో పీహెచ్‌డీ చేశారు. తర్వాత నాసాలో స్పేస్ ?ఫ్లైట్ సెంటర్‌లో విధులు నిర్వహించారు. అక్కడ ఈమె పనితీరుకు ఎన్నో అవార్డులు వచ్చాయి. అక్కడ సుదీర్ఘ అనుభవం, అనేక ప్రయోగ విజయాల తర్వాత ఆ విభాగానికి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2018 చివరి మాసం నుంచి ఆమె ఈ విధుల్లో ఉంది. అప్పటి నుంచి విజయవంతంగా ఈ విభాగాన్ని పర్యవేక్షిస్తున్నది. సాంద్రా కోస్టారికా దేశస్తురాలు. 25 ఏండ్ల క్రితం నాసాలో శాస్త్రవేత్తగా చేరారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అండ్ ఫిజిక్స్‌లో స్పెషలిస్టు. నాసాలో వివిధ ప్రాజెక్టులను ఈమె పర్యవేక్షించారు. కోస్టారికా దేశం నుంచి నాసాలో ఉన్న మొదటి మహిళ సాంద్రా. నాసా నిర్వహించే మార్స్ ప్రాజెక్టుల్లో కీలకంగా పని చేశారు. ఇంతకు ముందు ప్రాజెక్ట మిషన్ ఆఫ్ అట్మోస్పెరిక్ అండ్ ఎవొల్యూషన్ ఆఫ్ మార్స్‌కు డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ విభాగంలో అనూహ్య పనితనానికి ఎక్స్‌పెన్సివ్ అచీవ్‌మెంట్ మెడల్‌ను నాసా అందించింది. కాగా ఇటీవలే నాసా ఎర్త్ సైన్స్ విభాగానికి డైరెక్టర్‌గా నియమితులయ్యారు సాంద్రా. ఇంత పెద్ద విశ్వంలో మనం భూమిని ఏవిధంగా పర్యవేక్షిస్తున్నాం.. దానితో పాటు మానవ మనుగడకు అనుకూలంగా ఉండే భూమి వంటి ప్రదేశాలు ఏమున్నాయో చూడాలి. భూమిపై ఏర్పడే తుపాన్లు, హరికేన్లు, కాలుష్యం, అగ్నిప్రమాదం, ప్రజల ఆరోగ్యాన్ని అర్థం చేసుకోవాలి అని సాంద్రా అంటారు. లోరీ గ్లేజ్ టెక్సాస్‌కు చెందిన మహిళ. టెక్సాస్ యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌లో ఫిజిక్స్ చదివారు. అనంతరం జెట్ చోదకశక్తి ల్యాబొరేటరీలో పనిచేశారు. ప్రాజెమీ రీసెర్చ్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహించారు. తర్వాత నాసాలో చేరారు. 2011-2013 వర్కూ నాసా ప్లానేటరీ సైన్స్ డివిజన్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. 2013-2017 వరకూ సబ్‌కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించారు. వివిధ ప్రాజెక్ట్‌ల్లో కీలకంగా పనిచేసిన తర్వాత ఇప్పుడు ప్లానెటరీ సైన్స్ డివిజన్‌కు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కేవలం ఈ ముగ్గురు మహిళలే కాదు.



# సినిమా



## పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ గారిని కలిసి సత్కరించిన

# తెలుగు చలనచిత్ర పరిశ్రమ ప్రముఖులు





తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ చైర్మన్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారికి భారత ప్రభుత్వంచే పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించబడిన సందర్భంగా, తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు నందమూరి బాలకృష్ణ గారి నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పి భరత్ భూషణ్ గారు, సెక్రటరీ కె ఎల్ దామోదర్ ప్రసాద్ గారు, కోశాధికారి తుమ్మల ప్రసన్న కుమార్ గారు అలాగే తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కె ఎల్ దామోదర్ ప్రసాద్ గారు, సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి గారు, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి గారు , తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్ గారు,సెక్రటరీ కె అమ్మిరాజు గారు, కోశాధికారి వి సురేష్ గారు, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఉమర్జీ అనురాధ గారు, తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ ప్రెసిడెంట్ కె అమ్మిరాజు గారు, చిత్రపురి హిల్స్ ప్రెసిడెంట్ ఌ తెలుగు సినీ,టీవీ జూనియర్ ఆర్టిస్ట్స్ యూనియన్ సెక్రటరీ వల్లభనేని అనిల్ కుమార్ గారు, తెలుగు సినీ,టీవీ అవుట్ డోర్ యూనిట్ టెక్నిషన్స్ యూనియన్ సెక్రటరీ వి సురేష్ గారు, తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ ఌ స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ కోశాధికారి రమేష్ రాజా గారు, మొత్తం ఇండస్ట్రీ నుండి 10 అసోసియేషన్స్ అండ్ యూనియన్స్ కలిసి నందమూరి బాలకృష్ణ గారిని కలసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారు అంతా కలిసి త్వరలో నందమూరి బాలకృష్ణ గారిని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తునట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "నందమూరి బాలకృష్ణ గారు నటుడిగానే కాదు, సినీ పరిశ్రమకు, సేవా కార్యక్రమాలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కడం ఎంతో గర్వించదగ్గ విషయం" అని అన్నారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ గారు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ... "ఈ అవార్డు నాకు, మా కుటుంబానికే కాదు, తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవం. ఇది నాకు మరింత బాధ్యతను పెంచింది" అని అన్నారు.

# నాగ చైతన్యకి నటన రాదా? ఆ ప్రశ్నకు చైతూ సమర్థమైన సమాధానం



అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ మూవీ గ్రాండ్ లెవెల్లో విడుదలైంది. ఇప్పటికే ప్రమోషన్ల ద్వారా మంచి బజ్ ఏర్పడింది. ట్రైలర్, సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ రావడంతో, సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేమ కథ నేపథ్యంలో సాగే ఈ సినిమా కథ కొత్తగా ఉంటుందనే టాక్ ఇప్పటికే ఫిలిం సర్కిల్స్‌లో వినిపిస్తోంది. బాక్సాఫీస్ దగ్గర నాగ చైతన్య కెరీర్‌లోనే భారీ ఓపెనింగ్స్ రాబట్టే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆర్సీ16 కోసం బుచ్చిబాబు అంతలా ఏం ప్లాన్ చేశాడో మరి ఇక నాగ చైతన్య గత కొంతకాలంగా భిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నారు. రొటీన్ ప్రేమకథల నుంచి బయటకు వచ్చి, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రయోగాలు చేస్తున్నారు. లవ్ స్టోరీ, మజిలీ వంటి చిత్రాలతో తనను ఒక రొమాంటిక్ హీరోగా నిరూపించుకోగా, సవ్యసాచి, కస్టడీ వంటి యాక్షన్ మూవీల్లో కూడా కొత్తదనాన్ని చూపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో, తండేల్ చిత్రంలో మత్స్యకారుడి పాత్రలో కనిపించి మరోసారి వైవిధ్యమైన పాత్రను ఎంచుకున్నారు. ఇంటర్వ్యూలో భాగంగా, ఓ నెటిజన్ నాగ చైతన్యకు ఆసక్తికరమైన ప్రశ్న వేశారు. "నాగ చైతన్య అసలు నటన ఎప్పుడు నేర్చుకుంటారు?" అనే చురుకైన ప్రశ్నను సాయి పల్లవి చదివి వినిపించారు. ప్రశ్న కొంచెం వ్యంగ్యంగా ఉన్నా, చైతన్య మాత్రం అందుకు ఎంతో సమర్థవంతంగా, ఎలాంటి కోపం లేకుండా స్పందించారు. "నిజానికి, నటన అనేది నిరంతర ప్రాసెస్. ఇది ఎప్పటికీ పూర్తయ్యే ఒక శిక్షణా ప్రయాణం. నేను ఇప్పటివరకు నటన పూర్తిగా నేర్చుకున్నానని అనుకోవడం లేదుగానీ, ప్రతిరోజూ ఏదో ఒక కొత్త విషయం తెలుసుకుంటూనే ఉన్నాను. ఒక నటుడు ఎదగడం ఆపేస్తే, ఆ తర్వాతి దశలో ఎదగడానికి అవకాశం ఉండదు. కాబట్టి, నేర్చుకోవడం అనే ప్రక్రియ జీవితాంతం కొనసాగుతుంది. నేను కూడా నిత్యం కొత్తగా నేర్చుకుంటూ నా నటనను మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తున్నాను" అని చైతన్య సమాధానమిచ్చారు. ప్రశ్నకు ఏమాత్రం తడబడకుండా, అజాగ్రత్తగా మాట్లాడకుండా నాగ చైతన్య సమాధానం ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇలాంటి ప్రశ్నలకు కొందరు ఇబ్బంది పడతారు కానీ, చైతన్య తన పరిణతిని ప్రదర్శిస్తూ చాలా గ్రేస్‌ఫుల్‌గా స్పందించారు. ఆయన సమాధానం నెటిజన్లను ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో చైతన్య ఇచ్చిన సమాధానం వైరల్ అవుతోంది. "ఇది నిజమైన ఆత్మవిశ్వాసం," "ఎంత పొదుపుగా సమాధానం ఇచ్చారో చూడండి'' అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.ఇక తండేల్ నాగ చైతన్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ రిలీజ్ కావడం విశేషం. పాన్ ఇండియా లెవెల్లో భారీ స్క్రీన్ కౌంట్‌లో విడుదలై, మంచి ఓపెనింగ్స్ అందుకునేలా కనిపిస్తోంది. తొలి రోజు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేసే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు తక్కువ స్కోప్ ఉన్న కథలను ఎంచుకున్న చైతన్య, తండేల్ సినిమాతో భారీ ప్రేక్షకాదరణను అందుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఈ సినిమా హిట్ అయితే, ఆయన కెరీర్ కొత్త మలుపు తీసుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

# బన్నీ మార్కెట్.. పదేళ్ల కష్టం!



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. రీసెంట్ గా పుష్ప 2: ది రూల్ మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ ను తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. భారీ విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో వసూళ్లను రాబట్టి.. అనేక రికార్డులు బ్రేక్ చేసింది. . బాలీవుడ్ లో హైయెస్ట్ వసూళ్లను రాబట్టిన ఇండియన్ మూవీగా నిలిచింది. అంతే కాదు.. పుష్ప 2తో అల్లు అర్జున్ కు బీటౌన్ లో మంచి ఫ్యాన్ బేస్ తో పాటు క్రేజ్ కూడా పెరిగింది. ఇప్పుడు హిందీలో బన్నీ స్ట్రైట్ సినిమా చేయనున్నారని ప్రచారం జరుగుతోంది.అల్లు అర్జున్ హిందీ మార్కెట్ భారీగా పెరిగిపోయింది. దాని వెనుక ఆయన పదేళ్ల కష్టం ఉందట! ఆ విషయాన్ని నిర్మాత బన్నీ వాసు.. రీసెంట్ గా తెలిపారు. దాదాపు 10-15 సంవత్సరాలుగా అల్లు అర్జున్ తన చిత్రాలను హిందీలో విడుదల చేస్తున్నారని.. అది కూడా పరిస్థితులతో సంబంధం లేకుండా అని చెప్పారు. చిన్నగా విడుదలైనా, లేదా తక్కువ హిందీ థియేటర్లలో వసూళ్లు వచ్చినా, టికెట్ రేట్లు తక్కువ ఉన్నా.. ఏమైనా ఎప్పుడైనా తన చిత్రాలను హిందీ బెల్ట్ లో విడుదల చేయాలని పట్టుబట్టేవారని బన్నీ వాసు తెలిపారు. అలా మూవీ రిజల్ట్ తో సంబంధం లేకుండా.. అల్లు అర్జున్ నార్త్ లో ఫేమస్ అవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు.పుష్పతో దశాబ్దం తర్వాత ఇది చివరికి ఫలించిందని పేర్కొన్నారు. ముందు చిత్రాల కన్నా ఇప్పుడు ఆయనను ఆదరిస్తున్న తీరు వేరే లెవెల్ అని తెలిపారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో బన్నీ ఫ్యాన్స్ స్పందిస్తున్నారు. కష్టానికి తగ్గ ప్రతిఫలాన్ని తమ హీరో అందుకున్నారని చెబుతున్నారు. అయితే ఇప్పుడు అంతా పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. చాలా మంది హీరోలు తమ సినిమాలను నార్త్ లో కూడా రిలీజ్ చేస్తున్నారు. అక్కడ కూడా అలరించాలని చూస్తున్నారు.




# ఇద్దరి ప్రేమలో సిద్దు జొన్నలగడ్డ..

స్టార్ బోయ్ సిద్దు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ సర్ ప్రైజ్ వచ్చేసింది. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ రొమాంటిక్ ఎంటర్టైనర్ తెలుసు కదా నుంచి కొత్త పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ ను చూస్తుంటే ప్రేక్షకులను ఒక అందమైన ప్రేమ కథలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇందులో సిద్దు మరింత స్టైలిష్‌గా, స్మార్ట్‌గా కనిపిస్తుండటం అభిమానులను అట్రాక్ట్ చేస్తోంది. ఈ సినిమాలో లవ్ ట్రయాంగిల్ అంశం కీలకంగా మారనుందని పోస్టర్‌తో అర్థమవుతోంది. పోస్టర్ పై భాగంలో సిద్దు, శ్రీనిధి శెట్టి మధ్య ఉన్న రొమాంటిక్ కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది. మరోవైపు, రాశీ ఖన్నా ముద్దిచ్చే సన్నివేశం ముద్దుగా అనిపిస్తోంది. ఈ రెండు లుక్స్ కూడా సినిమాలో కథ ఎలా ఉండబోతోందో గట్టి క్లారిటీ ఇస్తున్నాయి. సిద్దు లవ్ లైఫ్‌లో ఏం జరుగుతుందనే అంశంపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అంతలా ఏం ప్లాన్ చేశాడో మరి ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సంగీతం తమన్ అందించగా, జ్ఞాన శేఖర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణ కార్యక్రమాలు చివరి దశకు చేరుకున్నాయి. పోస్టర్ రిలీజుతో పాటు త్వరలోనే చిత్రబృందం థియేట్రికల్ రిలీజ్ డేట్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. సిద్దు గతంలో 'డీజే టిల్లు'తో భారీ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తూ రొమాంటిక్ ఎంటర్టైనర్‌లో అలరించేందుకు సిద్ధమయ్యాడు. శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా ఇద్దరు హీరోయిన్‌లు కావడంతో సినిమాపై భారీ హైప్ ఏర్పడింది. వీరి మధ్య ఎలాంటి ప్రేమ కథ నడుస్తుందనే అంశం సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారనుంది.కారణమిదే! ఈ సినిమాలో వైవా హర్ష కీలక పాత్రలో కనిపించనుండటంతో మరింత ఫన్ యాంగిల్ కూడా ఉండబోతోందని ఊహించవచ్చు. పాటలు, సినిమాటోగ్రఫీ హైలైట్‌గా నిలవనున్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. త్వరలోనే ప్రమోషన్ కార్యక్రమాలు ప్రారంభించి సినిమాపై మరింత క్రేజ్ తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సిద్దు కెరీర్‌కు ఈ సినిమా మరో టర్నింగ్ పాయింట్ అవుతుందా, ఆయన స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాయా? అన్నది తెలియాలంటే విడుదల వరకు వేచి చూడాలి. అతి త్వరలోనే 'తెలుసు కదా' ప్రేక్షకుల ముందుకు రానుంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**